RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 320 ఆదివారం 22 - 06 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

### గిరిజన మహిళపై దాడి

## తీవ్రంగా స్పందించిన కేటీఆర్



- బూర్గంపాడులో గిరిజన మహిళపై దాడిని ఖండించిన కేటీఆర్
- ఇది ముఖ్యమంత్రి పాలన తీరుకు నిదర్శనమని విమర్శ
- ఇలాంటి సీఎం ఉంటే రాజ్యాంగం ఎలా అమలవుతుందని ప్రశ్న
- రాహుల్, ప్రియాంక, ఖర్గేలకు కేటీఆర్ సూటి ప్రశ్నలు
- దేశ మహిళలకు ఇదేనా కాంగ్రెస్ ఇచ్చే గౌరవమని నిలదీత

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని బూర్గంపాడు మండలంలో గిరిజన మహిళపై జరిగిన దాడి అత్యంత అమానుషమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ దురదృష్టకర సంఘటన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనా విధానానికి, పరిపాలన తీరుకు అద్దం పడుతోందని ఆయన విమర్శించారు. ఈ ఘటనపై స్పందించిన కేటీఆర్, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "ఇటువంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా కొనసాగితే రాష్ట్రంలో రాజ్యాంగం, చట్టబద్ధమైన పాలన ఎలా అమలవుతుంది" అని - మిగతా 2 లో

### కోకాపేట నియోపోలిస్‌కు

## ఔటర్ రింగ్ రోడ్డు కనెక్టివిటీ



- కోకాపేట్ నియోపోలిస్ లేఅవుట్‌తో ఔటర్ రింగ్ రోడ్డు అనుసంధానం
- త్వరలోనే అందుబాటులోకి ట్రంపెట్ జంక్షన్
- ఈ నెలలోనే ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- రూ.65 కోట్లతో నిర్మించిన ట్రంపెట్ జంక్షన్ నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి
- ఈ జంక్షన్ అభివృద్ధితో కేవలం నియోపొలిస్ లేఅవుట్ మాత్రమే కాకుండా మోకిల, శంకర్‌పల్లి తదితర చుట్టు పక్కల నుంచి నేరుగా ఓఆర్ఆర్‌తో కనెక్టివిటీ

హెచ్ఎండీఏ దాదాపు 530 ఎకరాల్లో తీర్చిదిద్దిన కోకాపేట్ నియోపొలిస్ లేఅవుట్‌తో ఔటర్? రింగ్‌రోడ్డుకు అనుసంధానం ఏర్పడింది. రూ.65 కోట్లతో నిర్మించిన ట్రంపెట్ జంక్షన్ నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ నెలలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అనేక ఐటీ, సాఫ్ట్?వేర్ : ఈ జంక్షన్ అభివృద్ధితో కేవలం నియోపొలిస్ లేఅవుట్ మాత్రమే కాకుండా మోకిల, శంకర్‌పల్లి తదితర చుట్టు పక్కల నుంచి నేరుగా ఓఆర్ఆర్‌తో కనెక్టివిటీ ఏర్పడింది. - మిగతా 2 లో

## ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల




2లో

- ఎడ్‌సెట్ రిజల్ట్స్‌ను విడుదల చేసిన రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకృష్ణారెడ్డి
- హైదరాబాద్‌కు చెందిన గణపతిశాస్త్రికి మొదటి ర్యాంకు
- 32,106 మంది ఎడ్‌సెట్ ఎగ్జామ్ రాయగా, 30,944 మంది (96.38 శాతం) ఉత్తీర్ణత నమోదైంది





# 'యోగాంధ్ర'

- 'యోగాంధ్ర' గ్రాండ్ సక్సెస్
- 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా సరికొత్త చరిత్ర
- యోగాంధ్ర నిర్వహించే అవకాశం ఇచ్చిన ప్రధానికి కృతజ్ఞతలు తెలిపిన సీఎం చంద్రబాబు
- క్రమం తప్పకుండా యోగా చేద్దామని సీఎం పిలుపు
- 3 లక్షల 3 వేల మందికి పైగా అనుకున్న సమయానికి వేదిక వద్దకు
- ఒకేసారి 26 జిల్లాల్లో 26 థీమ్ థీమ్ బేస్ట్ యోగా కార్యక్రమాలు నిర్వహించాం
- లక్షకు పైగా ప్రదేశాల్లో రెండున్నర కోట్ల మంది యోగా









యోగాంధ్ర సూపర్ హిట్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించామని వెల్లడించారు. 3 లక్షల 3 వేల మందికి పైగా అనుకున్న సమయానికి వేదిక వద్దకు చేరుకున్నారని తెలిపారు. ఒకేసారి 2 గిన్నిస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమమని గుర్తు చేశారు. ప్రజా చైతన్యంతోనే ఈ విజయం సాధించామని హర్షం వ్యక్తం చేశారు. ప్రకృతి కూడా కరుణించిందన్నారు. 20 రోజుల క్రితం వర్షం పడుతుందని చూపించటంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని వివరించారు. వరుణదేవుడు కూడా కరుణించాడని ఆనందం వ్యక్తం చేశారు. అన్ని దేశాలు గుర్తించేలా ప్రధానమంత్రి యోగాంధ్రకు విశేష ప్రాచుర్యం కల్పించారని కొనియాడారు. ఇంత పెద్ద వేడుకను చిన్న ఇబ్బంది కూడా లేకుండా సాంకేతిక సాయంతో

### నేషనల్

## హైవేలకు మహర్దశ

- రూ.12,152 కోట్లతో 457 కి.మీ రోడ్లు
- రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా
- వార్షిక ప్రణాళికలో 457 కిమీ పనులను చేర్చిన మోర్త్
- 10 మీటర్ల వెడల్పుతో హైవే విస్తరించేలా
- సుదీర్ఘకాలం నుంచి విస్తరణ కోసం ఎదురుచూస్తున్న హైవేలు, వంతెనలు, రైల్వే క్రాసింగ్స్



రాష్ట్రంలో జాతీయ రహదారులకు మహర్దశ పట్టనుంది. పలు హైవేలను 10 మీటర్ల వెడల్పుతో 2 వరుసలుగా, మరికొన్నింటిని 4 వరుసలుగా పెంచేందుకు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ భారీగా నిధులు మంజూరు చేసింది. 457 కిలోమీటర్ల హైవేల పనులకురూ.12,152 - మిగతా 2 లో

## ఐటీ హబ్‌గా మలిచే దిశగా విశాఖ

- ఐదు లక్షల ఉద్యోగాల హామీ
- రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యం
- ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రుల కోరికలను నెరవేర్చుతున్నారని అభిప్రాయం వ్యక్తం
- ప్రధానికి గిన్నిస్ రికార్డు కానుక ఇవ్వాలని యోగాంధ్ర నిర్వహించాం
- యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అట్రాక్షన్‌గా నిలిచింది
- ఏపీలోని విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంపై మంత్రి నారా లోకేష్



మా ప్రభుత్వం ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉందని, అందరితో కలిసి పనిచేసి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యమని మంత్రి నారా లోకేష్ అన్నారు. యోగాంధ్ర కార్యక్రమం గురించి ప్రస్తావిస్తూ ఈ మేరకు పేర్కొన్నారు. ఏపీలోని విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంపై మంత్రి నారా లోకేష్ తాజాగా స్పందించారు. ఈ కార్యక్రమం నిర్వహణపై సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రుల కోరికలను నెరవేర్చుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. యోగాంధ్ర విజయవంతంగా - మిగతా 2 లో

## ఆధార్ అప్‌డేట్‌కు లాస్ట్ ఛాన్స్!

- ఈసారి చేసుకోకుంటే కార్డు పోయినట్టే
- ఆధార్ అప్‌డేట్‌కు మరో ఏడాది గడువును పొడిగించిన కేంద్రం
- వచ్చే ఏడాది జూన్ 30వ తేదీ వరకు ఆధార్‌ను అప్డేట్ చేసుకునేందుకు అవకాశం
- సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్న అధికారులు
- 10 ఏళ్ల క్రితం కార్డులను పొందిన వారందరూ ఆధార్‌కార్డు నవీకరించుకోవాలని యూఐడీఏ నుంచి కార్డుదారులకు సెల్‌ఫోన్‌లో సంక్షిప్త సందేశాలు



ఆధార్ కార్డును అప్‌డేట్ చేయాలనుకునే వారికి గుడ్?న్యూస్. ఆధార్? కార్డుల నవీకరణకు కేంద్రం మరో ఏడాది వరకు గడువు తేదీని పొడిగించింది. దీంతో వచ్చే ఏడాది జూన్ 30వ తేదీ వరకు ఆధార్ ఐడీని అప్డేట్? చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఆ తర్వాత కూడా నిర్లక్ష్యం చేస్తే కార్డును సస్పెండ్ చేస్తారు. ఒక్కసారి ఆధార్‌కార్డు సస్పెండైతే దానిని పునరుద్ధరిం చుకోవడానికి పలు రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేసి, మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కార్డుల అప్డేట్? చేసుకునేందుకు కొందరు ఉత్సాహం - మిగతా 2 లో

## అణుపరీక్ష వల్లేనా? ఇరాన్ లో భూకంపం



2లో

- ఉత్తర ఇరాన్‌లోని సెమ్నాన్ ప్రాంతంలో 5.1 తీవ్రతతో భూకంపం
- అంతరిక్ష, క్షిపణి కేంద్రానికి సమీపంలో భూమి కంపించడంతో ఆందోళన
- ఇరాన్ అణుపరీక్ష చేపట్టిందనే ఊహాగానాలు వ్యాప్తి
- ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ఢఅనుమానాలకు కారణం
- ఇది సహజ భూకంపమేనని, అణుపరీక్ష కాదని స్పష్టం చేసిన నిపుణులు
- స్వల్ప నష్టం జరిగిందని, ప్రాణ నష్టం లేదని ఇరాన్ అధికారిక ప్రకటన

# మొదటిపేజీ తరువాయి

## ఆధార్ అప్‌డేట్‌కు లాస్ట్ ఛాన్స్!



చూపుతుండగా, అవగాహన లేని వారు మాత్రం అందుకు దూరంగా ఉంటు న్నారు. మరికొందరు చరవాణిలో మై ఆధార్ యాప్ ద్వారా వివరాలను అప్‌డేట్ చేసుకుంటున్నారు.ప్రతీ పదేళ్లకు ఒకసారి : 10 ఏళ్ల క్రితం కార్డులను పొందిన వారందరూ ఆధార్‌కార్డు నవీకరించుకోవాలని యూఐడీఐ నుంచి కార్డుదారులకు సెల్‌ఫోన్‌లో సంక్షిప్త సందేశాలు అందుతున్నాయి. అప్పుడు ఊరూరా ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి, ఆధార్ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశారు. పదేళ్ల వరకు మాత్రమే కార్డులు చెల్లుబాటయ్యే విధంగా నిబంధనలు విధించారు. ప్రతీ పదేళ్లకు ఒకసారి ఆధార్ కార్డును నవీకరించుకోవాలని సూచించారు.ఎంతో కీలకం : ప్రస్తుతం అన్నింటికీ ఆధార్‌కార్డు కీలకంగా మారింది. బ్యాంకు అకౌంట్లు తెరవడం, విద్యార్థుల అడ్మిషన్లు, పింఛన్లు, ఉద్యోగ నియామకాలు, రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్? ఫండ్, రైతు భరోసా, రైతు బీమా లాంటి ప్రభుత్వ పథకాలకు ఆధార్‌ను తప్పనిసరి చేశారు. ఆధార్ అప్‌డేట్ చేసుకోకుంటే కొందరికి రేషన్, పింఛన్లు కూడా ఆగిపోతున్నాయి. కొందరు ఆధార్ ఐడీలు తీసుకున్నప్పటికీ అప్‌డేట్ చేసుకోలేకపోతున్నారు. ఇప్పటికే 2 మార్లు గడువు పొడిగించారు. ప్రస్తుతం 3వ సారి ఆధార్ నవీకరించుకోవడానికి కేంద్రం గడువు పొడిగించింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పేర్కొంటున్నారు.

## గిరిజన మహిళపై దాడి తీవ్రంగా స్పందించిన కేటీఆర్



ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళల భద్రత, గిరిజనుల హక్కుల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం పైనా కేటీఆర్ విమర్శలు సంధించారు. "రాహుల్ గాంధీ దేశ ప్రజలకు ఇస్తున్న హామీ ఇదేనా? ప్రియాంక గాంధీ దేశంలోని మహిళలకు ఇలాంటి గౌరవాన్నే కోరుకుంటున్నారా? కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ప్రస్తావించే సమానత్వం అంటే ఇదేనా?" అంటూ ఆయన వరుస ప్రశ్నలు వేశారు. బూర్గంపాడు ఘటన కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని బయటపెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితురాలికి న్యాయం చేయాలని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## కోకాపేట నియోపొలిస్‌కు ఔటర్ రింగ్ రోడ్డు కనెక్టివిటీ



చుట్టూ తిరిగి ఓఆర్ఆర్‌పైకి చేరుకునే ఇబ్బంది తప్పింది. ఈ ప్రాంతంలో అనేక ఐటీ, సాఫ్ట్‌వేర్ ఇతర కంపెనీలు ఉన్నాయి. నియోపొలిస్ నుంచి కేవలం 20 నిమిషాల్లోనే ఎయిర్?పోర్ట్?కు చేరుకునే వీలు ఏర్పడింది.విడతల వారీగా వేలం : నాలుగు వరుసలతో ప్రధాన ట్రంపెట్ నిర్మాణం పొడవు 600 మీటర్లు కాగా ఔటర్‌తో కలిసి సర్వీసు రోడ్లను పరిగణనలోకి తీసుకుంటే మొత్తం 1.3 కిలోమీటర్ల వరకు ఉంటుందని ఉన్నతాధికారులు తెలిపారు. హెచ్ఎండీఏ లేఅవుట్‌లో భూములను విడతల వారీగా వేలం ద్వారా ప్రభుత్వం విక్రయించింది.ఇక్కడ భూములు కొన్న పలు కంపెనీలు, రియల్ ఎస్టేట్ సంస్థలు నిర్మాణాలను ఇప్పటికే వేగంగా చేపడుతున్నాయి. ప్రస్తుతం అక్కడ చాలా భవనాలు రూపుదిద్దుకొన్నాయి. తాజాగా ఓ ప్రముఖ సంస్థ 63 అంతస్తుల ఆకాశహర్మ్యం చేపట్టనున్నట్లు ప్రకటించింది. బహుళ వినియోగ జోన్‌లో ఈ లేఅవుట్ ఉండటంతో నివాస, వ్యాపార, వాణిజ్య అవసరాలకు భారీ భవనాలు నిర్మిస్తున్నారు. మౌలిక వసతులకు హెచ్ఎండీఏ దాదాపు రూ.450 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు తెలిపారు.హెచ్ఎండీఏ వద్ద మరో 5 ప్లాట్లు : హెచ్?ఎండీఏ మొత్తం భూమిలో వేలం ద్వారా ప్లాట్లను విక్రయించగా, ఇంకా భారీ సైజులో మరో 5 ప్లాట్లు ప్రభుత్వ ఖాతాలో ఉన్నాయి. ఇప్పటికే ఇక్కడ ఎకరా రూ.100 కోట్లు పలకడంతో ఈ ప్లాట్లకు భారీ డిమాండ్? ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. వీటిని అమ్మివేయాలా? భవిష్యత్తు అవసరాలకు ప్రభుత్వ ఖాతాలో ఉంచాలా? అనే అంశంపై ప్రభుత్వం త్వరలో ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల

బీఈడీ కోర్సులో ప్రవేశాలకు సంబంధించి నిర్వహించిన టీజీ ఎడ్‌సెట్‌రిజల్ట్స్ విడుదలయ్యాయి. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆఫీస్‌లో ఛైర్మన్ బాలకృష్ణారెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కె.ప్రతాప్ రెడ్డి తదితరులు ఫలితాలను విడుదల చేశారు. 32,106 మంది ఎడ్‌సెట్ ఎగ్జామ్ రాయగా, 30,944 మంది (96.38 శాతం) ఉత్తీర్ణత నమోదైంది. ఎడ్?సెట్?లో 126 మార్కులు పొందిన హైదరాబాద్?కు చెందిన గణపతిశాస్త్రి మొదటి ర్యాంకు సాధించారు. రెండో ర్యాంకు 121 మార్కులతో నగరానికి చెందిన శరత్?చంద్ర కైసవం చేసుకున్నారు. మూడో ర్యాంకు వరంగల్?కు చెందిన నాగరాజు సాధించారు.

# 'యోగాంధ్ర' గ్రాండ్ సక్సెస్

### మొదటిపేజీ తరువాయి

ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలుపుతున్నానన్నారు.

**చరిత్ర సృష్టించాం - 'యోగాంధ్ర' గ్రాండ్ సక్సెస్: సీఎం చంద్రబాబు**

నా పిలుపుతో వృద్ధులు కూడా ఆసనాలు వేశారు: యోగాంధ్ర పిలుపుతో అర్ధరాత్రి లేచి అన్ని వయసుల వారు వచ్చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. 26 జిల్లాల్లో 26 థీమ్ థీమ్ బేస్డ్ యోగా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. 100 పర్యాటక ప్రదేశాల్లో అనుకుంటే 101 చోట్ల చేశారన్నారు. లక్షకు పైగా ప్రదేశాల్లో రెండున్నర కోట్ల మంది యోగా చేశారని తెలిపారు. విశాఖలో 10 ఏళ్ల క్రితం హుద్ హుద్ పరిణామాలను ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. నాడు దీపావళి టపాసులు కాల్చొద్దంటే మానేశారని, నేడు యోగాకు రమ్మంటే ఉత్సాహంగా తరలివచ్చారన్నారు. తన పిలుపుతో వృద్ధులు కూడా వచ్చి ఆసనాలు వేశారని సీఎం తెలిపారు. కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ సీఎం అభినందనలు తెలిపారు.యోగా డే సందర్భంగా ప్రత్యేక డిక్లరేషన్ తీసుకొస్తాం: 11వ అంతర్జాతీయ యోగా డే నిర్వహణపై ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. గేమ్ ఛేంజర్‌గా నిలిచిన ఈ వేడుకకు ఓ లాజికల్ ముగింపు ఇస్తామన్నారు. యోగా వల్ల కుటుంబానికి, రాష్ట్రానికి భారం కాదని గుర్తించాలని అన్నారు. ఇంకా పెద్ద ఎత్తున యోగాంధ్రను ప్రోత్సహిస్తామన్నారు. డిజిటల్ హెల్త్ కార్డులకు సంబంధించి బిల్ గేట్స్ ఫౌండేషన్?తో కలిసి నూతన ఒరవడిలు సృష్టిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యాన్ని కాపాడుతూ వైద్య ఖర్చులు బాగా తగ్గేలా ఈ ప్రాజెక్టు రూపొందుతోందన్నారు. మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం పనితీరు వల్ల ప్రజా చైతన్యం పెరిగిందని ప్రధాని గుర్తించారన్నారు. వాస్తవాలు లేకుంటే ప్రధాని మాట్లాడరన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని ప్రశంసలకు కృతజ్ఞతలు తెలిపారు.క్రమం తప్పకుండా యోగాభ్యాసం చేద్దాం: సరిహద్దులు లేని మహాసముద్రాలను ఇవాళ విశాఖపట్నం చూసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు



వ్యాఖ్యానించారు. బంగాళాఖాతం ఓ వైపు, అనంతమైన యోగా సాధకుల సముద్రం మరోవైపని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్స ప్రచార విజయాన్ని గుర్తించడానికి ప్రధానమంత్రి మోదీతో పాటు లక్షలాది మంది పౌరులతో తాను జత కలిశానన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి తమకు అవకాశం ఇచ్చిన ప్రధానమంత్రికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు.ఈ చారిత్రాత్మక సమావేశం యోగా శక్తి ద్వారా ఆరోగ్యం పట్ల మన నిబద్ధతను చాటిందన్నారు. ఈ రికార్డు స్థాయి కార్యక్రమాన్ని సాధ్యం చేసిన పాల్గొన్నవారిని, నిర్వాహకులను స్వచ్ఛంద సేవకులను అభినందించారు. క్రమం తప్పకుండా యోగాభ్యాసంతో ఆరోగ్యకరమైన సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్ వైపు ముందుకు సాగుదామని చంద్రబాబు ఆకాంక్షించారు.

# నేషనల్ హైవేలకు మహర్దశ



### మొదటిపేజీ తరువాయి

కోట్లతో 2025-26 వార్షిక ప్రణాళికను తాజాగా ప్రకటించింది. వీటిలో సుదీర్ఘకాలం నుంచి విస్తరణ కోసం ఎదురుచూస్తున్న హైవేలు, వంతెనలు, రైల్వే క్రాసింగ్స్ వద్ద ఆర్వోబీలు ఉన్నాయి. ఇప్పుడు వీటన్నింటికీ మోక్షం కలిగింది.

**4 వరుసల యోగం:**

కృష్ణా జిల్లా పెడన నుంచి గుడివాడ, హనుమాన్ జంక్షన్, నూజివీడు, విస్సన్నపేట మీదగా ఎన్టీఆర్ జిల్లా లక్ష్మీపురం వరకు ఉన్న నేషనల్ హైవే-216హెచ్‌ని రూ.4,245 కోట్లతో 4 వరుసలుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇది కత్తిపూడి - ఒంగోలు హైవేలో పెడన వద్ద మొదలై, ఇబ్రహీంపట్నం-జగదల్‌పూర్ హైవేలో లక్ష్మీపురం వద్ద కలుస్తుంది. మొత్తంగా 118 కిమీ విస్తరించనున్నారు.

పామర్రు నుంచి పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు సమీపంలో దిగమర్రు వరకు ఉన్న హైవే-165లో ఆకివీడు నుంచి దిగమర్రు మధ్య 45 కిమీ 4 వరుసలుగా విస్తరించేందుకు ఆమోదం తెలిపారు. దీనికి రూ.2,500 కోట్లు కేటాయించారు.

వైఎస్సార్ కడప జిల్లాలో ముద్దనూరు నుంచి కడప వరకు ఉన్న ఎన్‌హెచ్-716లో 48 కిమీ 4 వరుసలుగా మార్చనున్నారు. దీనికి రూ.1,182 కోట్లు కేటాయించారు.

శ్రీసత్యసాయి జిల్లాలోని ముదిగుబ్బ నుంచి కదిరి వరకు 22 కిమీ హైవేని 4 వరుసల విస్తరణకు రూ.428 కోట్లు కేటాయించారు.

మచిలీపట్నం నుంచి పోర్టు వరకు ఉన్న 8 కిమీ హైవేని 4 వరుసలుగా విస్తరణకు రూ.584 కోట్లు కేటాయించగా, ఈ మార్గాన్ని 6 వరుసలుగా విస్తరణకు పరిశీలించాలని కేంద్రం సూచించింది.

కడప-రాయచోటి హైవేలో గువ్వలచెరువు ఘాట్ కష్టాలు తీర్చేందుకు అక్కడ 8 కిమీ మేర 4 వరుసల రహదారితో కూడిన సొరంగం నిర్మాణానికి రూ.920 కోట్లు కేటాయించారు.

**10 మీటర్ల వెడల్పుతో హైవే విస్తరించేలా:**

అమలాపురం నుంచి రావులపాలెం వరకు 7 మీటర్ల వెడల్పుతో ఉన్న 32 కిమీ హైవేని 10 మీటర్ల వెడల్పుతో విస్తరించేందుకు రూ.735 కోట్లు కేటాయించనున్నారు.

జీలుగుమిల్లి-కొవ్వూరు హైవేలో 86 కి.మీ. ఉండగా, ఇందులో ఇప్పటికే 40 కిమీ 2 వరుసలుగా విస్తరణ చేపట్టారు. ఇందులో మిగిలిన 46 కిమీ విస్తరణకు రూ.495 కోట్లు కేటాయించారు.

తెలంగాణలోని కల్వకుర్తి నుంచి నంద్యాల వరకు ఉన్న హైవే-167కేలో నంద్యాల జిల్లా పరిధిలోని నల్లకాలువ-వెలుగోడు మధ్య 17 కిమీ 10 మీటర్ల వెడల్పుతో 2 వరుసలుగా విస్తరించనున్నారు. దీనికి రూ.400 కోట్లు కేటాయించారు.

**ఎమ్మిగనూరు వద్ద రూ.225 కోట్లతో 9 కిమీ బైపాస్ నిర్మించనున్నారు.**

వంతెనలకు నిధులు: బాపట్ల జిల్లా గూడవల్లి వద్ద లోలెవెల్ బ్రిడ్జికి రూ.21 కోట్లు, పల్లెకోన వద్ద వంతెనకు రూ.4 కోట్లు కేటాయించారు. అలానే శ్రీ సత్యసాయి జిల్లాలోని ముదిగుబ్బ వద్ద రైల్వేగేట్ ఉన్నచోట వంతెన నిర్మాణానికి రూ.50 కోట్లు వెచ్చించనున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని వార్షిక ప్రణాళికలో చేర్చిన ప్రాజెక్టులకు మార్చి 31లోపు సమగ్ర ప్రాజెక్టు నివేదికలు (డీపీఆర్‌లు) సిద్ధం చేసి, మోర్త్ ఉన్నతాధికారుల వద్ద సాంకేతిక అనుమతులు తీసుకోవాలి. తర్వాత ఆర్థికపరమైన క్లియరెన్స్ ఇస్తారు. వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించొచ్చు.

# విశాఖను ఐటీ హబ్‌గా మలిచే దిశగా లోకేష్

### మొదటిపేజీ తరువాయి

నిర్వహించబడటంతో, మాకు గురుతర బాధ్యత నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రెండు వరల్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నెలకొల్పినట్లు చెప్పారు. యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అట్రాక్షన్ గా నిలిచిందన్నారు.ప్రధానికి గిన్నిస్ రికార్డు కానుక ఇవ్వాలని యోగాంధ్ర నిర్వహించామని, ఆశించిన దాని కంటే ఎక్కువ మంది దీని కోసం వచ్చినట్లు చెప్పారు. ఈ క్రమంలో ప్రజల్లో వచ్చిన చైతన్యం వల్లనే యోగాంధ్ర విజయవంతమైందని మంత్రి లోకేష్ అన్నారు. ప్రధాని మోదీ అభినందించడం తనకు చాలా ఆనందంగా ఉందని, ఆయన పిలుపు మేరకు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారని వెల్లడించారు. ఏర్పాట్లన్నీ పకడ్బందీగా చేయడం వల్లే యోగాంధ్ర ప్రశాంతంగా ముగిసిందన్నారు. ప్రధాని వ్యాఖ్యలను బాధ్యతగా స్వీకరిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.'యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రుల విజయం. అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని వికేంద్రీకరిస్తాం. దక్షిణ భారతదేశంలో ఉన్నతమైన ఐటీ హబ్‌గా విశాఖను తీర్చిదిద్దుతామని' మంత్రి లోకేష్ ఈ సందర్భంగా తెలిపారు. విశాఖలో ఐదు లక్షల ఐటీ ఉద్యోగాలు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఐటీని ప్రోత్సహించాలంటే మెరుగైన సదుపాయాలు అందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. 99 పైసలకే ఎకరా భూమి ఇవ్వడం వల్ల టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు రాష్ట్రంలోకి వచ్చాయని మంత్రి లోకేష్ వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, రాష్ట్రం ఆర్థిక స్థితిని మెరుగుపరచడం వంటి అంశాలు ముఖ్యమైనవని ప్రస్తావించారు మంత్రి లోకేష్. మా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. యువతకు మంచి అవకాశాలు కల్పించడం, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడటమే మా



లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ విధంగా యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక కొత్త దిశను చూపించిందన్నారు. ప్రజల చైతన్యం, ప్రభుత్వ చర్యలు, ప్రైవేట్ రంగం సహకారం కలిసినప్పుడు రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు నారా లోకేష్.

# అణుపరీక్ష వల్లేనా? ఇరాన్ లో భూకంపం



### మొదటిపేజీ తరువాయి

ఇరాన్‌లో శుక్రవారం సంభవించిన భూకంపం పలు అనుమానాలకు దారితీసింది. దేశం అణుపరీక్ష నిర్వహించి ఉండవచ్చనే ఊహాగానాలు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి. అయితే, భూకంప శాస్త్రవేత్తలు ఈ వాదనలను తోసిపుచ్చారు, ఇది సహజ భూకంపమేనని స్పష్టం చేశారు.జూన్ 20న ఉత్తర ఇరాన్‌లోని సెమ్నాన్ ప్రాంతంలో రిక్టర్ స్కేలుపై 5.1 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం సంభవించింది. ఈ ప్రకంపనలు సెమ్నాన్ నగరానికి నైరుతి దిశలో 27 కిలోమీటర్ల దూరంలో, భూమికి 10 కిలోమీటర్ల లోతున కేంద్రీకృతమైనట్లు తస్నీమ్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది.ఈ భూకంపం సంభవించిన ప్రాంతానికి సమీపంలో ఇరాన్ సైన్యం నిర్వహిస్తున్న సెమ్నాన్ అంతరిక్ష కేంద్రం, సెమ్నాన్ క్షిపణి సముదాయం ఉండటంతో, ఇరాన్ రహస్యంగా అణ్వాయుధ పరీక్ష చేపట్టి ఉండవచ్చనే అనుమానాలు బలపడ్డాయి. ప్రస్తుతం ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇరు దేశాల మధ్య ఘర్షణలు తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి. శనివారం తెల్లవారుజామున కూడా ఇరాన్, ఇజ్రాయెల్ పరస్పరం దాడులు చేసుకున్నాయి. ఇటువంటి ఉద్రిక్త పరిస్థితుల్లో తమ అణు కార్యక్రమంపై ఎలాంటి చర్చలకు తావులేదని ఇరాన్ స్పష్టం చేసిన నేపథ్యంలో ఈ భూకంపం రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.అయితే, ఈ భూకంపం వల్ల ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని, కేవలం స్వల్ప నష్టం మాత్రమే వాటిల్లిందని ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ ప్రకటించింది. ఇరాన్ భౌగోళికంగా ఆల్పైన్-హిమాలయన్ భూకంప మండలంపై ఉంది. అరేబియన్, యురేషియన్ టెక్టోనిక్ ఫలకాలు ఈ ప్రాంతంలో కలుస్తాయి కాబట్టి, ఇక్కడ తరచూ భూకంపాలు సంభవిస్తుంటాయి. ఇరాన్‌లో సాధారణంగా సంవత్సరానికి 2,100 భూకంపాలు నమోదవుతాయని, వీటిలో 15 నుంచి 16 భూకంపాలు 5.0 లేదా అంతకంటే ఎక్కువ తీవ్రతతో ఉంటాయని గణాంకాలు చెబుతున్నాయి. 2006 నుంచి 2015 మధ్య కాలంలో దేశంలో 96,000 భూకంపాలు సంభవించాయి.భూగర్భంలో అణు కార్యకలాపాలు నిర్వహించినప్పుడు జరిగే విస్ఫోటనాలు, సమీపంలోని టెక్టోనిక్ ఒత్తిడిని విడుదల చేయడం ద్వారా కొన్నిసార్లు భూకంపాలను ప్రేరేపించగలవు. అయినప్పటికీ, భూకంప తరంగాలను (సీస్మిక్ వేవ్స్) విశ్లేషించడం ద్వారా, అది సహజ భూకంపమా లేక కృత్రిమ విస్ఫోటనమా అనేది భూకంప శాస్త్రవేత్తలు తేల్చగలరు. తాజా భూకంపంపై అందిన భూకంప సమాచారం (సీస్మిక్ డేటా) విశ్లేషణ ప్రకారం, ఇది సహజ ప్రక్రియ వల్ల సంభవించిన భూకంపమేనని తెలుస్తోంది.అమెరికాకు చెందిన యూఎస్ జియోలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్), సమగ్ర అణుపరీక్షల నిషేధ ఒప్పంద సంస్థ (సీటీబీటీవో) నిపుణులు, పలువురు స్వతంత్ర భూకంప శాస్త్రవేత్తలు కూడా ఈ భూకంపం వెనుక అణుపరీక్షలు లేదా సైనిక కార్యకలాపాల ప్రమేయం ఉందన్న ఊహాగానాలను కొట్టిపారేసినట్లు 'ఇండియా టుడే' తన కథనంలో పేర్కొంది. వారి విశ్లేషణ ప్రకారం, ఇది పూర్తిగా సహజమైన భూకంపమేనని స్పష్టమవుతోంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 22 - 06 - 2025

## దళితుల స్మశాన వాటికను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోండి

ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేసిన గూడూరు గ్రామ దళితులు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 21 :** దళితుల స్మశాన వాటికను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కు మాజీ ఎంపీటీసీ బింగి అలివేలు మంగ ఫిర్యాదు చేశారు. శనివారం భువనగిరి కి వచ్చిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సభ్యులకు వినతి పత్రం సమర్పించారు. బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో సర్వే నెంబర్ 265, 266 లో సుమారు రెండు ఎకరాల 30 గుంటల భూమిలో ఉన్న గోరీల ను కూల్చివేసి భూమిని కబ్జా చేశారని కమిషన్ కు ఫిర్యాదు చేశారు.

## అనుమతి లేని స్కూల్స్ సీజ్ చేయాలి...



**తెలంగాణ సేన,రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ 21 :** జిల్లాలో పర్మిషన్ లేని స్కూల్ లను వెంటనే సీజ్ చేయాలని కేవీపీస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున పర్మిషన్ లేని స్కూల్స్ ను సీజ్ చేయాలని జిల్లాలో మరియు వేములవాడ టౌన్ లో పర్మిషన్ లేని స్కూల్స్ సీజ్ చేయాలి అని జిల్లా విద్యఅధికారిగారికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు ఎలాంటి అనుమతులు లేకుండా కొన్ని ఈ సంవత్సరం పుట్టుకొస్తున్నాయని, విద్యార్థులకు సదుపాయాలు లేకుండా ఉన్నా వాటిని వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల విద్య వ్యాపారాన్ని అరికట్టాలని పాఠశాలలో బుక్స్ మరియు పిల్లల స్కూల్ డ్రెస్ అనేక రకాల వస్తువులు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీచేస్తున్నారని అన్నారు. విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్ పర్మిషన్ రద్దు చేయాలని, మండలాల విద్యాధికారుల పర్యవేక్షణ పూర్తి స్థాయిలో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాసం సుమన్, ప్రసాద్, గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి కల సాకారం అవుతుంది



**కొత్తగూడ తెలంగాణ సేన :** లిఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన గంగారం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ముడిగ విజయ్ కుమార్ గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు సూచనల మేరకు తేది: 21.06.2025 నాడు గంగారం మండలంలోని బావురుగొండ గ్రామంలో ఇటీవల మంజూరు అయిన దనసరి రమ సురేందర్ ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమం నిర్వహించి ఇంటి నిర్మాణం కోసం ముగ్గులు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంద్రమ్మ కమిటీ ముడిగ పోతాయ్య,వజ్జ సారయ్య,ఈసం సమ్మయ్య మెడ వినోద ఈసం శ్యామల గంగారం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ముడిగ విజయ్ కుమార్ మాజీ వైస్ యంపిపి ముడిగ వీరభద్ర పోతయ్య, మాజీ సర్పంచ్ ఈసం సమ్మయ్య గ్రామ కమిటీ యూత్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవ సదస్సులో పాల్గొన్న ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 21 :** జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే - బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవ సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్ పాల్గొని సావనీర్ ఆవిష్కరించారు.

## పెద్దపాపయ్యపల్లి గ్రామంలో యోగా దినోత్సవ వేడుకలు





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిది జూన్ 21 :** అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం హుజురాబాద్ మండల శాఖ తరపున పెద్దపాపయ్యపల్లి గ్రామంలో నిర్వహించారు. మండల అధ్యక్షుడు రాముల కుమార్ మాట్లాడుతూ.. యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలని కోరారు. యోగా అభ్యసించడంతో మనసు, శరీరం ఆరోగ్యంగా ఉంటాయని, మంచి ఆలోచనలు పెంపొందేందుకు యోగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాజా మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్, సీనియర్ నాయకులు రావుల భాస్కర్ రెడ్డి, సర్వోత్తం రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మోడేపు వినయ్, ఉపాధ్యక్షుడు ముప్పు మహేష్, మండల బిజెవైఎం అధ్యక్షుడు నరేడ్ల చైతన్య రెడ్డి,రాష్ట్ర బిజెవైఎం నరేడ్ల నాయకులు ప్రవీణ్ రెడ్డి ఇతర మండల నాయకులు రావుల శ్రీనివాస్, దేవా గౌడ్ , పూర్ణచందర్, సహదేవ్, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి కొమ్మిడి రాకేష్ రెడ్డి 50 కేజీల బియ్యం అందజేత



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిది జూన్ 22 :** వీణవంక మండలం లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన దాసారపు నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం తెలుసుకున్న నర్సింగాపూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు కొమ్మిడి రాకేష్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో తన సూచన మేరకు రాకేష్ అన్న సైన్యం మృతి చెందిన కుటుంబానికి 50 కేజీల బియ్యం శనివారం రోజున అందజేశారు .రాకేష్ అన్న యువ సైన్యం వ్యవస్థాపకులు సతీష్ కుమార్, మాజీ సర్పంచు సుజాత లక్ష్మయ్య, మద్దుల ప్రశాంత్,నారాయణరెడ్డి, రవీందర్ రెడ్డీ, బొంకూరి సమ్మయ్య, లక్ష్మారెడ్డి, మర్రి సంపత్, వికాస్, ఏసు, శ్రీనివాస్, స్వామి దాసు, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రోడ్డు విస్తరణ



**చండూరు, తెలంగాణ సేన :** చండూరు చౌరస్తాలో రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. శనివారం అధికారులు హై స్కూల్ పక్కన కొలతలు వేశారు. సెంటర్ మార్కింగ్ వేశారు. చౌరస్తాలో రోడ్డుకు ఇరువైపుల 40 ఫీట్ల మేర రోడ్డు విస్తరణ చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇది ఇలా ఉండగా దుకాణదారులు తమ దుకాణాలను స్వచ్ఛందంగా డిస్మెంటల్ చేసుకోవాల్సి ఉన్నప్పటికీ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు అనేక కారణాలు ఉండవచ్చు కానీ అధికారులే తొలగించాల్సి వస్తే పరిస్థితి వేరేలా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్.కోడి శ్రీనివాసులు, నల్లగంటి మల్లేష్ తదితరులు పనులను పరిశీలించి జరుగుతున్న తీరును అధికారతో మాట్లాడి ఆరా తీశారు.

## నేత్రదానం మహాదానం

నంగునూరి సత్యనారాయణ



**తెలంగాణ సేన :** నేత్ర దానం మహాదానం అని గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ లయన్ నంగునూరి సత్యనారాయణ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆర్యవైశ్య యువ నాయకుడు గుండ మెట్టు రాములు అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న లయన్ నంగునూరి సత్యనారాయణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గుండ మెట్టు రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి అనుమతితో కంటి వైద్యుల నేతృత్వంతో కీర్తిశేషులు గుండ మెట్టు రాములు నేత్రాలు సేకరించారు. ఈ సందర్భంగా లయన్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ నేత్రదానం మహాదానమని మరణించిన వారి ఒకరి నేత్రాలు మరో నలుగురికి చూపు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు పుట్టిన వారికి మరణం తప్పదు అని నేత్ర దానం,అవయవ దానం మీద అందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కాగా అందరితో కలివిడిగా ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న గుండ మెట్టు రాములు మరణం తీరని లోటు అని స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ సహనాజ్ సమీర్,గజ్వేల్ ప్రముఖులు గుండ మెట్టు రాములు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఒక్కగానొక్క కుమారుడు అనంతలోకాలకు వెళ్లిపోయాడని గుండ మెట్టు రాములు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

# కేటీఆర్ పై గజ్జల కాంతం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

హీరోయిన్ తో కేటీఆర్ కు అక్రమ సంబంధం అంటగట్టడం ఎంతవరకు నీకు సమంజసం
నీ పార్టీలో తల్లి లాంటి మహిళ నేతలు ఉన్నారని మర్చిపోయావా.....?
ఆధారాలు ఉంటే బేషరత్ గా నిరూపించు...లేకుంటే ముక్కు నేలకు రాయి...
ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు మానుకో కాంతం...లేకుంటే నీ అంతు చూస్తాం...
వేములవాడలో బీఆర్ఎస్ పార్టీ నేతల ప్రెస్ మీట్....



**తెలంగాణ సేన,వేములవాడ జూన్ 21 :** తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ నేత గజ్జల కాంతం చేసిన అనుచిత వ్యాఖ్యలను వేములవాడ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ తీవ్రంగా ఖండించారు.పట్టణంలో శుక్రవారం రోజున నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి ప్రదాత,యువతకు రోల్ మోడల్ మాజీ మంత్రి కేటీఆర్ కు హీరోయిన్ తో అక్రమ సంబంధం అంటగట్టడం ఎంతవరకు నీకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.నీ దగ్గర ఎలాంటి ఆధారాలు ఉన్నాయో మీడియా ముందు చూపించు.. లేకుంటే ముక్కు నేలకు రాసి యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.అంతేకాకుండా నీ పార్టీలో కూడా తల్లిలాంటి మహిళ నేతలు ఉన్నారన్న విషయాన్ని మర్చిపోయావా కాంతం అంటూ ఏద్దేవా చేశారు.గతంలో కొండ సురేఖ కూడా హీరోయిన్ తో అక్రమ సంబంధం అంటగట్టి యావత్ సినీ పరిశ్రమను అవమానపరిచిందని గుర్తు చేశారు.మరోసారి ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తే రాబోయే రోజుల్లో నీ అంతు చూస్తామంటూ వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి శ్రీనివాస్, సిరిగిరి చందు, తంపుల సుమన్, పండుగ తిరుపతి, మల్లారం తిరుపతి, తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ ప్రాంత నిబంధనలు పాటించాలి

తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్



**కొత్తగూడ తెలంగాణ సేన :** భారత రాజ్యాంగంలోని 5 వ షెడ్యూల్ అనుసరించి ప్రత్యేకమైన చట్టాలు, హక్కులు కలిగి ఉండి భూ బాధల యి%శీ%పు నిషేధ చట్టం, 1/70 చట్టలకి వ్యతిరేకంగా ఇందిరామ్మా ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ఏజెన్సీ చట్టలకు విరుద్ధం అని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి “తుడుం దెబ్బ “ మండల అధ్యక్షులు పూనేం సందీప్ అధ్యక్షత నిర్వహించిన అత్యావసర సమావేశనికి “ తుడుం దెబ్బ” రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ పాల్గొన్ని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలో ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంత చట్టాలను పరిగణంలో తీసుకోనీ ఏజెన్సీలో స్థిర నివాసులైన ఆదివాసులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్వాత్రంత%శీ% పూర్వం ఈ దేశానికి వలస వచ్చిన ఆర్యులు,డచ్,ఫ్రెంచ్, ముస్లిం - అరబ్బులు,బ్రిటిష్ వారితో తమ జాతి స్వేచ్ఛ కోసం హక్కుల కోసం సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం “జల్-జంగిల్-జమీన్ “ మా గూడెం లో - మా రాజ్యం “నినాదంతో ఎంతోమంది ఆదివాసి పోరాట యోధులు తమ జాతి కోసం రక్తం చిందించి అమరులు అవ్వడం జరిగింది. ఆదివాసుల రక్షణ కోసం బ్రిటిష్ ప్రభుత్వం షెడ్యూల్ జిల్లాల చట్టం - 1874 మరియు ఏజెన్సీ రూల్స్ - 1924 ల ను తీసుకోవడం జరిగింది. వారి పోరాట స్ఫూర్తితో భారతదేశానికి స్వాతంత్ర వచ్చిన తర్వాత “రాజ్యాంగ ముసాయిదా కమిటీ” సభ్యుడైన “జైపాల్ సింగ్ ముండా”గారి కృషి వల్ల “డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్”గారు భారత రాజ్యాంగంలో 5 వ షెడ్యూల్ మరియు 6 వ షెడ్యూల్ లను రూపొందించడం జరిగింది. కాల క్రమేనా 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలోకి విచ్చలవిడిగా గిరిజనేతరులు వలసలు రావడంతో స్థానికంగా ఉండే ఆదివాసి గిరిజనులు వారి భూములను సంస్కృతి సంప్రదాయాలు హక్కులను కోల్పోవడం జరిగింది. ఇది గమనించిన అప్పటి ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంత ఆదివాసీల రక్షణ కోసం ఎల్టిఆర్ ( భూ బదలాయింపులు నిబంధనలు) 1959,1/70 చట్టాలను తీసుకురావడం జరిగింది. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గ్రామ పరిపాలన తీర్మానాలు అభివృద్ధి కార్యక్రమాలుకు మొ... వాటికోసం “ పేసా చట్టం-1996”ని తీసుకురావడం జరిగింది. ఈ చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంత%శీ% లో రాజకీయ అధికారాలు అదివాసిల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం “పేసా చట్టం” తీర్మాణాలు కీలకం. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో షెడ్యూల్ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలను, పేసా తీర్మానాలను పరిణాలలోకి తీసుకోకుండా అధికారులు, అధికార పార్టీ నాయకుల దగ్గర చెంచాలుగా మారి ఏజెన్సీ చట్టాలకు హాని చేస్తున్నారు. ఆదివాసీలను కేవలం ఓటు బ్యాంకు కోసం మాత్రమే వాడుకుంటూ వారి హక్కులకు చట్టాలకు హాని తలపెట్టిన రాజకీయ నాయకులకు అతి త్వరలో ఆదివాసి ప్రజలు బుద్ధి చెబుతారని ఏజెన్సీ ప్రాంతనికి హాని కలిగిస్తున్న ఆదివాసీ ప్రజా ప్రతి నిధులు ఆదివాసీ మంత్రి, ఆదివాసి ఎమ్మెల్యేలు, వారి ప్రాంతానికి రక్షణ కల్పించడంలో విఫలమయ్యారు.ఏ నిబంధన ప్రకారం ఏజెన్సీ లోకి వలస వచ్చిన గిరిజనేతరులకు “ఇందిరామ్మా ఇళ్ళు మంజూరు చేస్తున్నారో ఆదివాసీ ప్రజా ప్రతినిధులు ఆదివాసీ ప్రజలకు చెప్పాలని లేకుంటే జాతి ద్రోహులుగా మిగులు తారు అని హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాంత రక్షణ కోసం పనిచేస్తున్న ఐటీడీఏ పీఓ స్పందించి ఏజెన్సీ ప్రాంతం లో “పేసా చట్టం” ద్వారానే లబ్ది దారుల ఎంపిక జరిగేలా చర్యలు తీసుకోవాలని పేసా కమిటీల తీర్మానాల ద్వారా మాత్రమే “ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రాజీవ్ యువ వికాసం,భూ భారతి చట్టం - 2025” లో ఆదివాసులను మాత్రమే భాగం చేయాలని లేనియెడల ఆదివాసీ హక్కుల పోరాట సమితి “తుడుం దెబ్బ” దశాల వారి ఉద్యమాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు. కార్యక్రమం లో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము, మహబూబాబాద్ జిల్లా నాయకులు ఈసం నాగేశ్వర్ రావు, పూనేం సందీప్ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కొత్తగూడ, ఈసం వెంకన్న, ఎట్టి సర్వయ్య దొర పటేల్లా సంఘం, ఈసం రంగా రావు పేసా మొబలైజర్, ఈక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పనికి తగ్గ సమాన వేతనం సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయాలి

ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ జూన్ 21 :** సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ,సుప్రీం కోర్టులో తీర్పులు వచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ధ్వజమెత్తారు. శనివారం ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ,ఇందిరా పార్క్ వద్ద జరిగిన ధర్నా లో ప్రసంగించారు. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ శాఖలలో పనిచేసి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలనే డిమాండ్ తో వందలాది మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు భారీ ఎత్తున ధర్నా లో పాల్గొన్నారు. బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి. రాజేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న లక్షలాది మంది ఉద్యోగులు 20-25 సంవత్సరాల నుంచి పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత లేదు అని ,సరిపోను జీతాలు లేక పర్మినెంట్ చేయక పైగా నెల నెల సక్రమంగా జీతాలు చెల్లించడం లేదు అని ప్రభుత్వం పాలన తీరుపై మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఐకార్ పరిశోదన సంస్థలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలను పదివేల నుంచి 25 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. వీరు 20-25 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని వీరిని దశల వారీగా రెగ్యులరైజ్ చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో 2 లక్షల 50 వేల ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ శాఖ వైద్య, విద్య, ఆరోగ్య, వ్యవసాయ, పంచాయతీరాజ్ శాఖలలో లక్షలాది ఉద్యోగులు ఏళ్ల తరబడి పని చేస్తున్న, వీరికి జీతాలు సక్రమంగా చెల్లించడం లేదు అని . 8 నెలలుగా వీరికి జీతాలు లేక వర్ణనాతీత మైన బాధలు అనుభవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.. పైగా అతి తక్కువ జీతాలు ఇస్తున్నారని. వీరికి వెంటనే బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టులో సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అనేక తీర్పులు వచ్చాయి కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ తీర్పును అమలు చేయడం లేదని విమర్శించారు. అలాగే 240 రోజులు రెగ్యులర్ గా పనిచేసిన వారిని పర్మనెంట్ చేయాలని సుప్రీంకోర్టు రాజస్థాన్ మధ్యప్రదేశ్ రాష్ట్రాలు వేసిన కేసులలో తీర్పులు చెప్పింది. కానీ మన తెలంగాణ ప్రభుత్వం అమలు చేయడం లేదు. పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ పంజాబ్ రాష్ట్రాలు కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేశారని గుర్తు చేసారు. ధర్నాలో సి.రాజేందర్ రాష్ట్ర బి.సి సంఘం అధ్యకులు,బి.సి. ఐక్య వేదిక అధ్యక్షులు అనంతయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వినర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, బాలస్వామి, బుపిష్ సాగర్, రాజు నేత ప్రసంగించారు.

# మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను సంఘటితంగా తిప్పి కొట్టాలి

బిజెపి పాలనలో వ్యవసాయ కార్మికులకు, పేదలకు, కౌలు రైతులకు రక్షణ లేదు
ఉపాధి హామీకి నిధుల కోత, కార్పొరేట్ శక్తులకు మోత
అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ పిలుపు




**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 21 :** మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, రైతాంగం సంఘటితంగా పోరాడాలని, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ పిలుపునిచ్చారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు అమరజీవి కామ్రేడ్ వేముల మహేందర్ నాలుగో వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు . సందర్భంగా మాట్లాడుతూ, మోడీ ఆర్థిక విధానాలవల్ల, వ్యవసాయ కార్మికులు, పేదలు, కవులు రైతులు 60 వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని వారికి రక్షణ లేదని ఆరోపించారు. ఉపాధి హామీకి నిధులు కోత పెట్టి కార్పొరేట్ శక్తులకు మాత్రం పెద్ద ఎత్తున సబ్సిడీలు ప్రకటించారని ధ్వజమెత్తారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో “ వ్యవసాయ కార్మికులు, ఉపాధి - పాలకుల వైఖరి “ పై నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిగా వెంకట్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే యోగ ఒకటే కాదని ప్రజలందరికీ తినడానికి పోషక హారము ఉండాలని, ప్రభుత్వం పౌష్టికమైన హారము అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో పేదలకు పనిచేసి బతకడానికి పని దొరకడం లేదని సరైన హారం లేదని దీనితో అనేక మంది పేదలు అనారోగ్యాలకు గురై చనిపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని, గత సంవత్సరం దేశవ్యాప్తంగా 380 కోట్ల పని దినాలు ఉంటే ఈ సంవత్సరం 280 కోట్ల పరిధినాలకు కుదించారని అన్నారు. ఉపాధి హామీ ఎత్తివేతకు మోడీ చేస్తున్న కుట్రలను వ్యవసాయ కూలీలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రోజురోజుకు దేశంలో ప్రజలకు కొనుగోలు శక్తి పడిపోతుందని నిత్యవసర వస్తువుల వినియోగంలో 100 దేశాల కన్నా మన దేశం వెనుకబడి ఉన్నదని ఆవేదన వెలిబుచ్చారు. మోడీని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొత్త కొత్త విధానాలతో మచ్చిక చేసుకుని భారత దేశ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. మతం పేరుతో జనం మోడీ ప్రభుత్వానికి అణిగి మణిగి ఉండాలని చూస్తున్నారని అన్నారు. నరేంద్ర మోడీ విధానాల వల్ల భారత రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, లౌకిక తత్వానికి ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా వామపక్షవాదులు, లౌకిక శక్తులు, ప్రజాతంత్ర వాదులు సంఘటితంగా ఐక్యంగా పోరాటాలను ఉధృతంగా కొనసాగించాలని వెంకట్ పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 1 కోటి 50 లక్షల ఎకరాల మిగులు భూములు ఉన్నాయని ఆ భూములన్నింటినీ భూమి లేని ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. భూమి ఉంటే ఆత్మగౌరవం ఉంటుందని, పేదరికం పోతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అందుతాయి, బ్యాంకు రుణాలు కూడాఈ వస్తాయని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కోనేరు రంగారావు భూ సిఫారసులను అమలు చేసి పేదలకు ప్రభుత్వ భూములను పంచాలని, సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సుకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో బి.ఎస్.పి రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగుయు నర్సింహ్మా, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, గంగదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, గుంటోజు శ్రీనివాసాచారి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌల్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడియు సత్తిరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి పమండల కార్యదర్శి కల్కూరి రామచంద్రం,ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి రాధారపు మల్లేశం,సిలివేరు ఎల్లయ్య, బొజ్జ బాలయ్య, గాడి శ్రీను, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, కొండపురం యాదగిరి,బోయ యాదయ్య,మానే సాలయ్య, చింతకాయల నర్సింహ, పద్మ ,అంజయ్య, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మైసోల్ల నరేందర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండే కిష్టయ్య, కొండూరు సత్తయ్య, కల్కూరి ముత్యాలు, ఏటెల్లీ నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను పాటించని కళాశాల పై చర్యలు తీసుకోండి

## ఫైర్ సేఫ్టీ లేకుండా నడుపుతున్న కళాశాలలు

## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 21 :** ఇంటర్ బోర్డు నిబంధనలు పాటించకుండా, ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలల పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం జిల్లా డిఈఓ కు వినతి పత్రం సమర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ,అధిక ఫీజుల వసూళ్లు చేస్తూ,పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ ఇంటర్ కళాశాలల పై దృష్టి పెట్టాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో విపరీతంగా పెరిగిపోయిన పర్మిషన్ లేకుండా, తన ఇష్టానుసారంగా విద్యా వ్యవస్థను నడుపుతున్న కళాశాల యాజమాన్యం ల ను గుర్తించి తక్షణమే సీజ్ చేయాలని అన్నారు. జీవో నెంబర్ 29 ప్రకారం గా ఫైర్ సేఫ్టీ అనే పద్ధతి పాటించకుండా కళాశాలల పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. బడుగు, బలహీన ,మైనార్టీ వర్గాలకు సంబంధించిన కుటుంబాల నుంచి విద్య అభ్యసించడానికి కళాశాలలో చేరుతారు అని, కళాశాల యాజమాన్యం నుంచి భారీ ముప్పు ఉంది అని దృష్టికి తీసుకువచ్చారు.తక్షణమే డిఇఓ అలాంటి కళాశాలలను గుర్తించి సీజ్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు చిప్పలపల్లి వంశీ కుమార్ , చిప్పలపల్లి తరుణ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా నిత్య సాధనం



**నర్సంపేట తెలంగాణ సేన :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు శనివారం 21-06-2025 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల నర్సంపేట నందు యోగా ఆసనాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని,విద్యార్థులు వివిధ రకాల యోగసనాల బంగిమలు వేయడం. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోడెం. కాంతారావు మాట్లాడితూ యోగా అనేది ప్రతి మానవుని నిత్య సాధానం గా ఉంటే ఆ వ్యక్తి మానసికంగా, శారీరకంగా దృఢత్వం ఉంటూ తన నిత్య జీవితం లో ఎదురయ్యే అన్ని రకాల సమస్యలను పరిష్కరించు కొని సన్మార్గంలో పయనించే అవకాశం ఉంటుంది. అలాగే యోగా కార్యక్రమం ధనిక, పేద, చిన్న, పెద్ద, కులం, మతం అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు తమ వెసులుబాటు ను నిర్వహించుకోవచ్చు.పై అంశాలను ఆధారంగా 2025 యోగా దినోత్సవాన్ని "ఒక భూమి కోసం యోగా,ఒక ఆరోగ్యం " అనే ఇతి వృత్తము తో నిర్వహించడం జరుగుతుంది. అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెంటర్ గా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కందుల స్వామి వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో 250 మంది విద్యార్థిని, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు బి. రాజేష్ వి. అరుణ కుమారి, యస్. వాణి కె. శౌరి అసంతినగారు, యన్. రవీందర్ రెడ్డి ఎ. రవి భాస్కర్ బి. రాజ మౌళి శ్రీ రమేష్ ఎ. సుజాత బి. నిర్మల యస్. స్వరూప పద్మ వి. శ్రీలత ఎ. దివ్య షేహనాజ్ లు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**కొత్తగూడ తెలంగాణ సేన :** కొత్తగూడ మండలం ఎదుళ్లపల్లి గ్రామం సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క cm relief fund ఆమల్లు చేసారు కడబోయిన షేరలు గత కొన్ని రోజులు గా అనారోగ్యం తో హాస్పిటల్ చుట్టూ తిరిగి డబ్బులు ఖర్చు పెట్టుకున్నాడు. మరీ అదేవిదంగా ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం అందరి పేదవాళ్లను ఆదుకోవాలని ఆర్థికసహాయం సీఎం %తీవశ్రీఅవట టబఅ% 3,6000 కడబోయిన షేరలు చేక్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ రమేష్ మాజీ ఎంపీటీసీ జంపయ్య కంచెర్ల జేలెందర్ మాజీ సర్పంచ్ కుమార్ సంకపెల్లి వెంకన్న ముస్క్ వెంకన్న సనానప గోవింద్ ముస్క్ సంపత్ ఈరోజు చేక్ అందించారు.

# శంకర్ మ్యాన్ పవర్ సర్వీస్ సంస్థ లోగో ను ఆవిష్కరించిన వృద్ధులు



**ఎల్ బి నగర్, తెలంగాణ సేన న్యూస్:** శంకర్ మ్యాన్ పవర్ సర్వీస్ సంస్థ లోగో ను శనివారం వనస్థలిపురం లోని రెడీ టు సర్వ్ వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీని నటుడు సతీష్ సరిపల్లి మాట్లాడతూ... సమాజ సేవకులు కె.శంకర్ నాద్ ఆధ్వర్యంలో నడుస్తున్న శంకర్ మ్యాన్ పవర్ సర్వీస్ లోగో ను ఈ వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్యన ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సంస్థ ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించాలని సతీష్ అన్నారు. రెడీ టు సర్వ్ సంస్థ నిర్వాహకులు పెద్ది శంకర్ మాట్లాడుతూ...ఈ సంస్థ ద్వారా డ్రైవర్, వాచ్ మన్, వంట మనిషి, హౌస్ కీపింగ్ లాంటి అనేక రంగాల్లో పని కోసం చూస్తున్న నిరుద్యోగులకు, పేద ప్రజలకు ఉపాధి లభిస్తుందని అన్నారు. అనంతరం వృద్ధులకు వారు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ గిరిలో నవ కలశ పంచామృతాభిషేకం



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, జూన్ 21 :** స్వర్ణ గిరి వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో నవ కలశ పంచా మృతాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం ఏకాదశిని పురస్కరించుకొని అర్చక స్వాములు ప్రాతఃకాలంలో అభిషేకించారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన వెంకటేశ్వరడికి అర్చక స్వాములు సుప్రభాత సేవ విశేషంగా నిర్వహించారు. అలంకార ప్రియుడైన స్వర్ణగిరి వెంకటేశ్వరుడు అర్చక స్వాములు సుగంధ భరితమైన పుష్ప మాలలను పట్టు పితంబరాల ను మేళ తాళ మృదంగా మంగళ వాయిద్య ధ్వనుల మధ్యన తీసుకొని వచ్చి శ్రీ స్వామివారి తోమాల సేవ మరియు మేల్ చాట్ వస్త్ర సేవలో పట్టు వస్త్రములు సమర్పించారు. సాయంత్రం మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్త జనులు గోవింద నామ స్మరణములతో మేల తాళ మృదంగం మంగళ ధ్వనుల మధ్య భక్త జనులు గీతాలాపనులతో తిరువీధి ఉత్సవ సేవ ఘనంగా నిర్వహించారు. జగదేక చక్రవర్తి పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వరడికి పట్టు పీతారాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచ్చిత స్వర్ణభరణాలతో పరిమళభరిత పుష్పమాలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహొత్సవం అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులు శ్రీవారి కల్యాణ మహొత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం కృషి

## వలిగొండ లో14 వ వర్ధంతి వేడుకలు

## టి యు జె ఎ సి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్,జూన్ 21 :** తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని ,తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్ పిలుపునిచ్చారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ సార్ 14 వ వర్ధంతి వేడుకలను టి యు జె ఎ సి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కష్టపడి ఎన్నో పోరాటాలకు దిక్సూచి గా నిలిచి, నడిపించిన మహానీయుడని కొనియాడారు . సార్ కన్న కలల సహకారం కోసం తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ పని చేస్తుందని వెల్లడించారు .రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉద్యమకారులు వరికుప్పల మల్లేశం, కాసుల కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి మంటి రమేష్ ,మండల అధ్యక్షులు గాజుల యాదగిరి, జిల్లా మహిళా అధ్యక్షురాలు చేర్యాల సుగుణమ్మ ,కొత్త రామచందర్. ఈతప మల్లేశం. గంధమల్ల గోపాల్, జోగు యాదయ్య, నరసింహ,గంధ మల్ల శ్రీనివాస్, దామోదర్, భూపతి రాములు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలి

ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్య

ప్రభుత్వ ఉద్యోగాలలో ఆర్ఓఆర్ పాటించ కుంటే కఠిన చర్యలు

మానవ సేవయే మాధవసేవ ఆత్మగౌరవంతో పనిచేయాలి

వివిధ శాఖలకు కేటాయించిన వాటాల కు అనుగుణంగా నిధులు ఖర్చు చేయాలి

గ్రామాలలో సమస్యల పరిష్కారానికి జూలై మాసం నుంచి కార్యాచరణ

ప్రతి నెల చివరి శనివారం పౌరహక్కుల దినోత్సవం లో తహసిల్దార్ పోలీసులు అధికారులు తప్పనిసరి

మూడు మాసాలకు ఒకసారి డి వి ఎం సి సమావేశాలు

ఎస్సీ ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారుల ది

కార్పొరేషన్ ల ద్వారా వచ్చే పథకాలను అర్హులైన పేదలకు అందేలా శ్రద్ధ

పదోన్నతుల లో ఎస్సీ ఎస్టీల కు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలి

ప్రభుత్వ ఉద్యోగంలో ఆర్ఓఆర్ పాటించ కుంటే కఠిన చర్యలు

కుల ధ్రువీకరణ తదితర పత్రాల జారి లో అలసత్వం వహించ రాదు

సమీక్ష సమావేశంలో అధికారుల వద్ద పూర్తి సమాచారం లేనందున అసంతృప్తి






**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 21 :** మానవతా దృక్పథంతో ప్రజలకు న్యాయం చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఉద్బోధించారు. శనివారం కలెక్టరేట్ లో వివిధ శాఖల ప్రభుత్వ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం లో పాల్గొన్నారు.అంతకుముందు పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,బాబు జగజీవన్ రామ్ విగ్రహాల కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టరేట్ లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ హనుమంతరావు, డిసిపి అక్షాంక్ష్ యాదవ్ కమిటీ సభ్యులు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ వివిధ శాఖల ద్వారా ఆయా వర్గాలకు వెచ్చిస్తున్న నిధులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులతో సమావేశంలో సమీక్షించారు. సందర్భంగా వివిధ శాఖలలో ఉన్న ఎస్సీ, ఎస్టీ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని , సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్సీ , ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా ఆయా వర్గాలకు వెచ్చిస్తున్న నిధులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. జిల్లాలో ఎన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి, వాటిలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులు ఎంతమంది ఉన్నారు ? బాలికలు ,బాలుర సమాచారం పూర్తిస్థాయిలో విద్యాశాఖ అధికారి దగ్గర లేకపోవడంతో చైర్మన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ.మానవ సేవయే మాధవ సేవగా ఆత్మగౌరవంతో పని చేయాలన్నారు .వివిధ శాఖలకు కేటాయించిన వాటాల కు అనుగుణంగా నిధులు ఖర్చు చేయాలని అధికారులకు సూచించారు. కుల ధ్రువీకరణ, తదితర పత్రాలు, జారీ చేసే విషయంలో అలసత్వం వహించ రాదు అని హెచ్చరించారు. గ్రామాలలో సమస్యల పరిష్కారానికి జూలై మాసం నుంచి కార్యాచరణ రూపొందించుకొని ప్రతి నెల చివరి శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని విధిగా నిర్వహించాలి అన్నారు. తహసిల్దార్, పోలీస్ అధికారులు తప్పని సరిగా హాజరు అయ్యేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ కు సూచించారు. జిల్లాలోని సమస్యలను తెలుసు కునేందుకు వీలుగా మూడు మాసాలకు ఒకసారి డి వి ఎం సి సమావేశాలు నిర్వహించి సంబంధిత శాఖల అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ , తదితర సంబంధించిన కేసులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. ఎస్సీ ఎస్టీ లకు సరైన న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందన్నారు. కార్పొరేషన్ ద్వారా వచ్చే పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. పదోన్నతులలో ఎస్సీ, ఎస్టీలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్(ఆర్.ఓ.ఆర్) పాటించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఆర్.ఓ.ఆర్ పాటించ కుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ,జిల్లాలో వివిధ శాఖలలో ఉన్న ఎస్సీ, ఎస్టీ కు సంబంధించిన పెండింగ్ కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపడం జరిగిందని కమీషన్ కు వివరించారు. కమీషన్ చెప్పిన సూచనలు, సలహాలు తూచా తప్పకుండా పాటిస్తామని తెలిపారు. ముందుగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య , సభ్యులు పట్టణంలోని సింగన్న గూడెంలో నూతనంగా నిర్మిస్తున్న అంబేద్కర్ భవనాన్ని సందర్శించి,నిర్మాణ పనులను పరిశీలించారు. పురోగతిలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య , సభ్యులు రాంబాబు నాయక్, కొనకాటి లక్ష్మీ నారాయణ, జిల్లా శంకర్, రేణుకుంట్ల ప్రవీణ్ లను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఘనంగా శాలువాతో సత్కరించి మెమొంటోలు అందజేశారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ స్వయంగా స్వీకరించారు. సమీక్ష సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు నాయక్, రేణుకుంట్ల ప్రవీణ్, కొనకాటి లక్ష్మీనారాయణ, జడ్. పి ,సీఈవో శోభ రాణి, భువనగిరి , చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి , జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి శ్యాంసుందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ( ఇంచార్జ్ గిరిజన సంక్షేమ శాఖ) అధికారి నాగిరెడ్డి, చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, శివలింగం సీనియర్ దళిత నాయకుడు బట్టు రామచంద్రయ్య వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూ సమస్యలు పరిష్కరించండి

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వినతులు

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 21 :** యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామానికి చెందిన దళితులలో కక్షలు పెరిగి గొడవలు జరుగుతున్నాయని ,రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు కమిషన్ సభ్యులకు కమిషన్ సభ్యులకు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. గ్రామంలో సర్వే నెంబర్ 726 ,851 లో సుమారు 300 ఎకరాల సీలింగ్ భూమిని 1988 ,89 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం భూమి లేని నిరు పేద దళితులకు భూ పంపిణీ చేసిందని ఇప్పటివరకు అట్టి భూమి అర్హులైన లబ్ధిదారులకు కేటాయించని కారణంగా దళితుల ల్లో కక్షలు పెరిగి గొడవలు జరుగుతున్నాయని, కమిషన్ న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యులు శనివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దృష్టికి తీసుకువచ్చారు. గతంలో అధికారులకు పలుమార్లు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, తమరు దళితులకు న్యాయం చేయాలని కోరుతూ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు గ్రామానికి చెందిన దళితులు బర్ల ఈదయ్య, నల్ల కృష్ణ, మాజీ సర్పంచ్ బర్ల ఈదయ్య తదితరులు విన్నవించారు. మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో సర్వే నెంబర్ 103 లో గత 40 సంవత్సరాలుగా భూమి లేని దళితులు ప్రభుత్వ భూమిని సాగు చేసుకొని జీవిస్తున్నామని, ఇటీవల గ్రామానికి చెందిన కొందరు దళితులపై దౌర్జన్యం చేస్తూ, మాకు బాట లేదని, కులం పేరుతో దూషిస్తున్నారని, మారణాయుధాలు తో మాపై దాడి చేసారని, విషయమై మోత్కూరు పోలీసులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వారు కమీషన్ ముందు విన్నవించారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన వారిలో పట్టెటి స్వామి, తొంట పాండు కుమార్, తొంట యాదగిరి తొంట బిక్షపతి తదితరులు ఉన్నారు. పై ఫిర్యాదులను ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, కలెక్టర్ హనుమంతరావు కు ఎండార్స్ చేసారు. పిర్యాదు దారులకు న్యాయం చేస్తామని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ తెలిపారు..



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందే

## రిజర్వేషన్లు సాధించేవరకు మా నిరసనలు కొనసాగుతూనే ఉంటాయి

**సికింద్రాబాద్, 21జూన్ (తెలంగాణ సేన న్యూస్) :** తెలంగాణలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని రాష్ట్ర ప్రభుత్వాన్ని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం పంపిన 42% రిజర్వేషన్ బిల్లును భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకై ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద బీసీ సత్యాగ్రహ దీక్షను చేపట్టారు. దీక్షకు బిసి ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ నేషనల్ కోఆర్డినేటర్ మాజీ ఐపీఎస్ పూర్ణచంద్రరావు, బీసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ కిరణ్, జాతీయ కార్యదర్శి మహేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.



బీసీలను పాలన వ్యవస్థలో న్యాయంగా భాగస్వాములుగా చేయాలంటే 42 శాతం రిజర్వేషన్ అవసరమని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించకపోవడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నామని తెలిపారు. బీసీ హక్కుల సాధన కోసం విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు విషయంలో తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పైన నెపం నేడుతూ బీసీలను గందరగోళానికి గురిచేస్తుందని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు విషయంలో చట్టం రూపొందించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉన్న కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం లేదన్నారు. దేశంలో అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు ఉన్న విషయం చాలామంది ప్రజలకు తెలియదని తెలిపారు. కమ్మ, రెడ్డి, వెలమ కులస్తులకు రిజర్వేషన్లు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లను, బీసీల సమస్యలను రాజకీయ పార్టీలు ఫుట్బాల్ లాగా ఆడుకుంటున్నాయని మండిపడ్డారు. దేశంలో ఉన్న మెజార్టీ బీసీలు వాళ్లకు రావాల్సిన హక్కుల కోసం ఎన్నో దశాబ్దాలుగా ఉద్యమాలు చేస్తున్నారని అన్నారు. అవసరమైతే ఈ ఉద్యమాన్ని ఢిల్లీ వరకు విస్తరించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రిజర్వేషన్లు సాధించే వరకు నిరసన కార్యక్రమాలు సత్యాగ్రహ దీక్షలో కొనసాగుతూనే ఉంటాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు పిడికిలి రాజు, జేఏసీ నేత డా. అవ్వారు వేణు, కొండల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# యోగ శారీరక మానసి క శక్తిని మెరుగుపరుస్తుంది





వయసుతో సంబంధం లేకుండా సమయం కేటాయించండి

ఏకాగ్రత రోగ నిరోధక శక్తి పెంచుతుంది

11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవం లో

రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 21 :** శారీరక మానసిక శక్తిని పెంపొందించే ది యోగ అని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తెలిపారు. శనివారం 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన జీవనం సాగించాలంటే ప్రధాన సూత్రం యోగా అని, శరీరానికి మనసుకు శక్తిని ఇచ్చేదే పెంపొందిస్తుంది అని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం. అందుకోసం ఎంతగా.నో దోహదపడుతుందన్నారు. ప్రజలందరూ ఆరోగ్యకరంగా ఉండాలని ,యోగాను ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని నిత్యజీవితంలో విధిగా యోగాన్ని చేయడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు రావు అని వివరించారు. అంతేకాకుండా శారీరక ,మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం కోసం సహాయపడుతుందని, ఆసనాలు చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి ఏకాగ్రత, రోగం నిరోధక శక్తి పెంచి పెంపొందిస్తుందని అనేక శారీరక ఆరోగ్య ప్రయోజనాలు అందించే యోగా అందరి జీవితంలో ఒక భాగం కావాలని ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో ఏదైనా సాధించవచ్చు అని ,వయస్సు తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు యోగా కోసం రోజులో కొంత సమయం కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జడ్ పి , సీఈవో శోభారాణి ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్, యువజన క్రీడలు సంక్షేమ జిల్లా అధికారి ధనుంజయులు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యను సన్మానించిన సంతోష్ నాయక్

## ములకలపల్లి భూ సమస్య పరిష్కరించండి

## గిరిజనుల తండాల స్థితిగతులపై వినతి పత్రం

## కమిషన్ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ,శాలువాతో సన్మానం



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 21 :** ములకలపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 92 లో గల భూ సమస్యను పరిష్కరించాలని ,జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు భూక్య సంతోష్ నాయక్ కమిషన్ కు వినతిపత్రం సమర్పించారు. శనివారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ లో అధికారుల సమీక్ష సమావేశం సందర్భంగా సంతోష్ నాయక్ కలిసి , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం ,శాలువాతో సన్మానించారు. జిల్లాలోని గ్రామాలు తండాలలోని పాఠశాలలో నాణ్యమైన విద్య అన్ని రకాల సౌకర్యాలు సదుపాయాలు కల్పించాలని, గిరిజనుల పోడు భూముల పట్టాలు ఇవ్వాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ కేసులు పరిష్కరించాలని, కలెక్టర్ హనుమంతరావు , ఎస్టి కమిషన్ నెంబర్ రాంబాబు నాయక్, డి ఆర్ డి వో నాగిరెడ్డి, అడిషనల్ కలెక్టర్ , ఆర్డీవో , సమక్షంలో వినతి పత్రం సమర్పించారు. అట్టి సమస్యలను పరిష్కరిస్తానని కమిషన్ చైర్మన్ హామీ ఇచ్చినట్టు తెలిపారు . కార్యక్రమంలో రాజనాయక్, బూసి మహేష్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారుద.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 22 - 06 - 2025

# బీఎస్ఎన్ఎల్ నుంచి 4జీ సేవలు




ప్రస్తుతం దేశంలో 5జీ సేవలు విస్తరిస్తున్న విషయం తెలిసిందే. దేశంలో ప్రధాన టెలికం కంపెనీలన్నీ 5జీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాయి. ఈ క్రమంలోనే ప్రముఖ ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నాయి. ఆగస్టు నాటికి దేశంలో 4జీ సేవలను తీసుకొచ్చేందుకు బీఎస్ఎన్ఎల్ సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగానే తాజాగా 4జీ సేవలకు సంబంధించిన ప్లాన్స్‌ను కంపెనీ ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో వివరాలను వెల్లడించారు. ఇంతకీ %దీూచీూ% అందిస్తోన్న ప్లాన్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

రూ. 2,399 ప్లాన్..

ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 395 రోజుల వ్యాలిడిటీ లభిస్తోంది. ఈ ప్లాన్‌తో ప్రతి రోజూ 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. వీటితో పాటు ప్రతీ రోజూ 2 జీబీ డేటా పొందొచ్చు.

రూ. 1,999 ప్లాన్..

ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 365 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. మొత్తం 600 జీబీ డేటా లభిస్తుంది. రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు.

రూ. 997 ప్లాన్..

రూ. 997 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 160 రోజుల వ్యాలిడిటీ పొందొచ్చు. ప్రతీరోజూ 2 జీబీ డేటా లభిస్తుంది. అలాగే రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు.

రూ. 599 ప్లాన్..

రూ. 599 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే రూ. 84 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు. ప్రతీ రోజూ 3 జీబీ డేటా లభిస్తుంది.

రూ. 347 ప్లాన్..

ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 54 రోజుల వ్యాలిడిటీ పొందొచ్చు. ప్రతీరోజూ 2 జీబీ డేటా పొందొచ్చు. రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు ఉచితం. ఇందులో అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు.

రూ. 199 ప్లాన్..

రూ. 199తో రీఛార్జ్ చేసుకుంటే 30 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. అలాగే ప్రతీ రోజూ 2 బీబీ లభిస్తుంది.

రూ. 153 ప్లాన్..

ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 26 రోజుల వ్యాలిడిటీ వస్తుంది. మొత్తం 26జీబీ డేటా, 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు, అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు.

రూ. 118 ప్లాన్..

రూ. 118 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 20 రోజుల వ్యాలిడిటీ పొందొచ్చు. 10 జీబీ డేటా లభిస్తుంది. అలాగే 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు.

# విద్యుత్ వినియోగదారులకు గుడ్ న్యూస్.. క్యూఆర్ కోడ్‌తో బిల్ చెల్లింపు



మొన్నటి వరకు కరెంట్ బిల్లు చెల్లించాలంటే కరెంట్ ఆఫీస్‌కు వెళ్లి లైన్‌లో నిలబడే పరిస్థితి ఉండేది. అయితే ఎప్పుడైతే యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చాయో అప్పటి నుంచి కరెంట్ బిల్లుల చెల్లింపులు సింపుల్‌గా మారాయి.ఒక క్లిక్‌తో కరెంట్ బిల్లులు చెల్లించే అవకాశం లభించింది. అయితే తాజాగా ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయంతో ఈ సేవలకు అంతరం ఏర్పడింది. థర్డ్ పార్టీ జోక్యాన్ని తగ్గించాలే ఉద్దేశంతో ఫోన్‌పే, పేటీఎమ్ వంటి యాప్‌ల ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపులు కుదరవని ఆర్‌బీఐ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇప్పటి వరకు యాప్స్ ద్వారా పేమెంట్ చేస్తున్న వారు ఆందోళన పడే పరిస్థితి వచ్చింది. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు టీజీఎస్‌పీడీసీఎల్ కీలక నిర్ణయం తీసుకుంది. వినియోగదారులు సింపుల్‌గో ఫోన్‌లోనే బిల్ పేమెంట్ చేసేలా చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే టీఎస్‌పీడీసీఎల్ యాప్ ద్వారా కరెంట్ బిల్లులు చెల్లించే అవకావం కల్పించింది. అయితే ఇది కాస్త ఇబ్బందితో కూడుకున్న అంశం. కాబట్టి పేమెంట్స్‌ను మరింత సులభతరం చేసే ఉద్దేశంతో కరెంటు బిల్లులపైనే క్యూఆర్ కోడ్ ముద్రించే దిశగా టీజీఎస్‌పీడీసీఎల్ అడుగులు వేస్తోంది. దీంతో మీ కరెంట్ బిల్లుపై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి బిల్లును సులభంగా పే చేయొచ్చు. ఏ నెలకు ఆ నెల బిల్‌పై ఉండే క్యూఆర్ కోడ్ అప్డేడ్ అవుతుంది. ఈ విధానాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఇప్పటికే మట్టేవాడ ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసర్ (ఈఆర్‌ఓ) వరంగల్, భూపాలపల్లిలో అమలు చేస్తున్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లోనూ ఈ సేవలను తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్యూఆర్ కోడ్ సహాయంతో ఫోన్‌లోని యూపీఐ యాప్స్‌తో స్కాన్ చేసి సులభంగా పే చేసుకోవచ్చు. దీంతో థార్డ్ పార్టీ యాప్‌లు వసూలు చేసే ఛార్జీలను కూడా తప్పించుకోవచ్చు.

# మార్కెట్ లో కల్తీ పండ్లు, కూరగాయలను ఇలా గుర్తించండి..?



ప్రస్తుతం మార్కెట్‌లో కల్తీ లేకుండా ఏదైనా లభించడం చాలా కష్టంగా మారింది. పండ్లు, కూరగాయల్లో కూడా కల్తీ మొదలైంది. మార్కెట్‌లో లభించే పండ్లు, కూరగాయలను పండించడానికి.. వాటిని చాలా రోజులు తాజాగా ఉంచడానికి వివిధ రకాల రసాయనాలను ఉపయోగిస్తారు. ఈ రసాయనాలు నిండిన కూరగాయలు రుచిగా ఉండవు. అలాగే ఆరోగ్యానికి కూడా మంచివి కావు. అయితే కూరగాయలు కొనుగోలు చేసేటప్పుడు అవి స్వచ్ఛమైనవా..? కాదా .? ఎలా గుర్తించడానికి ఈ చిట్కాలు పాటించండి.

మచ్చలు ఉన్న కూరగాయలను కొనవద్దు....

కూరగాయలను పండించడానికి వాటిని చాలా రోజులు తాజాగా ఉంచడానికి వివిధ రకాల రసాయనాలను ఉపయోగిస్తారు. కూరగాయలు పండించడానికి రసాయనాలు వాడితే వాటిపై కొన్ని మరకలు పడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అందువల్ల, మచ్చలు ఉన్న కూరగాయలను కొనడం మానుకోవాలి.

పండ్లను గోరుతో గిల్లడం...

కూరగాయ లోపలోకి మీ గోళ్లను తేలికగా గుచ్చండి. కూరగాయలు తాజాగా ఉంటే, గోరు సులభంగా లోపలికి వెళుతుంది. అయితే కూరగాయలు పాతవి లేదా రసాయనంతో నిండి ఉంటే గోరు లోపలికి వెళ్లదు.

వాసన ద్వారా....

తాజా, స్వచ్ఛమైన కూరగాయలను గుర్తించడానికి ఉత్తమ మార్గం వాసన. సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలు, పండ్ల వాసన బలంగా ఉంటుంది. రసాయనాలు కలిగిన పండ్లు, కూరగాయల వాసన భిన్నంగా లేదా వాసన లేకుండా ఉంటాయి.

ఇలా కూరగాయల రంగును....

కూరగాయలు తాజాగా కనిపించేందుకు మార్కెట్‌లో వస్తున్న కూరగాయలకు పారాఫిన్ హైడ్రోకార్బన్ రసాయనాలు కలిపి కల్తీ రంగులు వేస్తున్నారు. కూరగాయలు లేదా పండ్లలో కృత్రిమ రంగును గుర్తించడానికి, కాటన్ గుడ్డను కొద్దిగా తేమ చేసి, కూరగాయలు, పండ్లపై రుద్దండి. కూరగాయలు, పండ్లలో కల్తీ రంగు ఉంటే ఆ గుడ్డకు అంటుకుంటుంది. ఈ కథనం ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా మాత్రమే ఇచ్చినది. ఆరోగ్య సమస్యల నివారణకు సంబంధిత వైద్య నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.

## రోజూ రెండు వేప ఆకులను తీసుకుంటే

# ఈ వ్యాధులు పేరు లేకుండా పోతాయి!

వేప ఆకుల ప్రయోజనాలు: వేప చాలా ఆరోగ్యకరమైనది మరియు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే రసాయనాలను కలిగి ఉంటుంది. అంతేకాకుండా, వేప ఆకులను నమలడం ద్వారా జీర్ణవ్యవస్థలోని బ్యాక్టీరియాను నయం చేయగల సామర్థ్యం ఉంది, వేప ఆకులను 1 నెల పాటు నమలడం వల్ల శరీరంలో ఎలాంటి మార్పులు సంభవిస్తాయో వివరంగా చూద్దాం.

**రక్తం శుద్ధి అవుతుంది.....**

వేప ఆకులుఇది యాంటీమైక్రోబయల్ మరియు రక్తాన్ని శుద్ధి చేసే లక్షణాలను కలిగి ఉంది, ఇది దాదాపు 140 క్రియాశీల సమ్మేళనాలను కలిగి ఉంటుంది మరియు శరీరంలోని రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది.

**చర్మ కాంతిని పెంచుతుంది :**

వేప ఆకులను నమలడం వల్ల చర్మం మెరుస్తుంది. వేప ఆకుల్లో డిటాక్సిఫైయింగ్ గుణాలు ఉన్నాయి. ఇది చర్మానికి కొత్త మెరుపును ఇస్తుంది, ఇది రక్తాన్ని శుద్ధి చేస్తుంది, దాని ప్రభావం చర్మంపై కనిపిస్తుంది.

**రోగ నిరోధక శక్తిని పెంచుతుంది :**

వేప ఆకులను నమలడం వల్ల శరీరంలోని బలహీనమైన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఈ పండులో రెండు వెల్లుల్లి రెబ్బలు మిక్స్ చేసి మధ్యాహ్నం పూట తింటే బ్లడ్ షుగర్ మామూలే!

**సంక్రమణ ప్రమాదాన్ని తగ్గిస్తుంది:**

వేప ఆకులుయాంటీ బాక్టీరియల్మరియు యాంటీవైరల్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇది ఇన్ఫెక్షన్ నుండి శరీరాన్ని రక్షిస్తుంది.

**బరువు తగ్గడం :**

వేప ఆకులను నిరంతరం నమలడం వల్ల శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగించడం ద్వారా ఇది నిర్విషీకరణ గుణాలను కలిగి ఉండి త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది.



**బ్లడ్ షుగర్ నియంత్రణ:**

వేప ఆకులను చాలా రోజుల పాటు నమలడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని చాలా వరకు నియంత్రిస్తుంది.

**తినడానికి సరైన మార్గం:**

ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడానికి ప్రయత్నించండి.

# యూరిక్ యాసిడ్ ప్యూరిన్ ను తొలగించే తమలపాకు!



తమలపాకులను ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తారనే విషయం తెలిసిందే. తమలపాకులో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. తమలపాకులను పూజలో, అనేక వ్యాధులను నయం చేయడానికి ఉపయోగిస్తారు. తమలపాకు యూరిక్ యాసిడ్ రోగులకు కూడా మేలు చేస్తుంది. తమలపాకుతో యూరిక్ యాసిడ్ సమస్యను గణనీయంగా నియంత్రించవచ్చు. యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్న రోగి తమలపాకును ఎలా ఉపయోగించాలో, దాని వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం?

**యూరిక్ యాసిడ్‌లో తమలపాకును ఎలా ఉపయోగించాలి?**

యూరిక్ యాసిడ్ రోగులు తమలపాకులను మరిగించి తాగవచ్చు. దీని కోసం, సుమారు 2 కప్పుల నీటిని తీసుకుని, అందులో 2-4 తాజా తమలపాకులను జోడించండి. ఇప్పుడు దీన్ని మరిగించి, నీరు సగం కాగానే వడగట్టి తాగాలి. కావాలంటే తమలపాకులను మెత్తగా నూరి దాని రసం తీసి అరకప్పు గోరువెచ్చని నీటిలో కలుపుకుని తాగాలి. దీని వల్ల మీరు చాలా ప్రయోజనం పొందుతారు. అలాగే తమలపాకులను కడిగి తమలపాకులాగా నమిలి తినవచ్చు. దీనితో, ఆకులోని రసం శరీరంలోకి ప్రవేశిస్తుంది.

**తమలపాకులు తినడం వల్ల కలిగే లాభాలు?**

యూరిక్ యాసిడ్‌ను నియంత్రించండి- మీ కిడ్నీలను మెరుగుపరిచే మూలకాలు తమలపాకులలో కనిపిస్తాయి. ఇది మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. శరీరం నుండి యూరిక్ ఆమ్లాన్ని తొలగిస్తుంది. ఇవి సహజ మూత్రవిసర్జనగా పనిచేస్తాయి, ఇవి మూత్రం ద్వారా శరీరంలో పేరుకుపోయిన యూరిక్ యాసిడ్‌ను కూడా తొలగిస్తాయి.

వాపును తగ్గిస్తుంది - తమలపాకులు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. తమలపాకులలో పాలీఫెనాల్స్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉండే అనేక బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఉంటాయి. దీంతో వాపు సమస్య తగ్గుతుంది. శరీరంలో మంట పెరగడం వల్ల, యూరిక్ యాసిడ్ పెరిగే ప్రమాదం కూడా పెరుగుతుంది. తమలపాకుతో కీళ్లనొప్పులు కూడా తగ్గుతాయి.

విటమిన్ ఎ, సి సమృద్ధిగా - విటమిన్ ఎ, విటమిన్ సి తమలపాకులలో లభిస్తాయి. ఇది కాకుండా, యాంటీ ఆక్సిడెంట్లు తమలపాకులలో కూడా కనిపిస్తాయి, ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి చర్మాన్ని రక్షించడంలో సహాయపడతాయి. తమలపాకులను తీసుకోవడం వల్ల శరీర కణాలకు నష్టం జరగకుండా చేస్తుంది. యూరిక్ యాసిడ్ తగ్గిస్తుంది.

జీర్ణక్రియ, జీవక్రియను బలపరుస్తుంది - తమలపాకులను ముఖ్యంగా జీర్ణక్రియను మెరుగుపరచడానికి, జీవక్రియను వేగవంతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఆహారం శరీరానికి సరిగ్గా శోషించబడుతుంది. ఈ లక్షణాలన్నీ యూరిక్ యాసిడ్ నియంత్రణలో కూడా సహాయపడతాయి.

## కిడ్నీ సమస్య ఉన్నవాళ్లు

# ఈ ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి..




కిడ్నీలు మన శరీరంలో ఎంతో ముఖ్యమైన అవయవం. ఇవి రక్తంలోంచి వ్యర్థాలను, విషతుల్యాలను వడపోస్తాయి. మూత్రం రూపంలో వ్యర్థాలను, టాక్సిన్స్‌ను బయటకు వెళ్లగొడతాయి.దఅంతేకాదు, మన శరీరంలో యాసిడ్స్, బేస్‌లను స్థాయిలను నియంత్రిస్తాయి. ఇవి రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతాయి. ఎర్రరక్త కణాల ఉత్తత్తిని పెంచే హార్మోన్లనూ కిడ్నీలు తయారు చేస్తాయి. ఎముకలు బలంగా ఉండేలా సహాయపడతాయి. వాటిని సంరక్షించుకోవాలి. కానీ ఏదో రకంగా కిడ్నీ సమస్యలు వచ్చినప్పుడు కొన్ని ఆహార పదార్థాలు అస్సలు తినొద్దు. వాటిలో సోడియం అధికంగా ఉండే ఆహారాలు, ప్రాసెస్ చేసిన మాంసాలు, కార్బోనేటేడ్ పానీయాలు, అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాలు తీసుకోకూడదు. అరటిపండు- అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. కాబట్టి కిడ్నీ రోగులు దీనికి దూరంగా ఉండాలి. కెఫిన్- ఇది కాకుండా కిడ్నీ రోగులు కూడా కెఫిన్‌కు దూరంగా ఉండాలి. శరీరంలో కెఫిన్ ఎక్కువగా ఉండటం వల్ల డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. దీని వల్ల అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. రక్తపోటు పెరిగినప్పుడు, మూత్రపిండాలపై ఒత్తిడి పడుతుంది. అధిక ప్రోటీన్ ఆహారం వాస్తవానికి ప్రోటీన్ మన ఆరోగ్యానికి ముఖ్యమైనది, కానీ అది చాలా ఎక్కువ మన మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. ప్రోటీన్లు ఎక్కువగా తినడం వల్ల కిడ్నీపై ఒత్తిడి పడుతుంది. పప్పులు , ఇతర అధిక ప్రోటీన్ల ఆహారాలను పరిమిత పరిమాణంలో మాత్రమే తినండి. ఊరగాయలు- కిడ్నీ రోగులు పొరపాటున కూడా పచ్చళ్లు తినకూడదు. ఊరగాయలలో సోడియం ఎక్కువగా ఉంటుంది, ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. మీరు కిడ్నీ వ్యాధిగ్రస్తులైతే, ఈ అలవాటను మాత్రం నివారించండి.

## భూమిని తాకనున్న భారీ ఉల్క..

# యుగాంతమే అంటున్న ఇస్రో

ఓ భారీ ఉల్క భూమిని తాకనుంది. అదే జరిగితే యుగాంతమే అని ఇస్రో చీఫ్ సోమనాథన్ అంటున్నారు. 2029 ఏప్రిల్ 13న ఒకసారి.. ఆ తర్వాత 2036లో మరోసారి అతి భారీ ఉల్క భూమిని తాకనుందట. ఈ రెండింటిలో ఏది సంభవించినా యుగాంతం జరిగే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. సైబీరియాలోని తుంగుస్కా ప్రాంతంలో 1908లో ఓసారి భారీ ఉల్క పడింది. ఆ సమయంలో 2,200 చదరపు అడుగుల అడవి మొత్తం అంతరించిపోయింది. 8 కోట్ల వృక్షాలు కుప్పకూలిపోయాయి. 2029, 2036లో పడబోయే ఉల్క సైజు 370 మీటర్లు ఉంటుందట. ఉల్క సైజు 10 కిలోమీటర్లు కానీ లేదా అంత కంటే ఎక్కువ సైజు ఉన్నవి భూమికి తాకితే యుగాంతం జరిగే అవకాశాలు చాలా ఎక్కువట. ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్పేస్ కేంద్రాలు ఇలాంటి ఉల్కల నుంచి భూగ్రహాన్ని కాపాడేందుకు పరిశోధనలు చేపడుతున్నాయి. వీటికి ఇస్రో కూడా తన వంతు సాయం చేస్తోంది. ఇలాంటి ఉల్కలు భూమిని తగలడం అరుదైనప్పటికీ విధ్వంసం మాత్రం ఘోరంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఇలాంటి ఉల్కలను ముందే పసిగట్టే టెక్నాలజీని రూపొందిస్తున్నారు.



# పొట్ట రాకూడదా? పొట్టు తియ్యొద్దు మరి!



పొట్టు తీయని ధాన్యాల (హోల్ గ్రేయిన్స్)లో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయన్నది తెలిసిందే. ఈ పొట్టు కారణంగానే అవి చాలా నెమ్మదిగా జీర్ణమవుతుంటాయి. అందుకే వాటిల్లోంచి వచ్చే కార్బోహైడ్రేట్లు రక్తంలో నెమ్మదిగా కలుస్తుంటాయి. ఫలితంగా ఒంట్లోకి విడుదలయ్యే చక్కెర మోతాదులూ ఆలస్యమవుతాయి. పొట్టుతీయని వరి విషయంలో ముడి బియ్యం మాదిరిగానే పొట్టు తీయని ఓట్స్, గోధుమ, బార్లీ వంటి వాటిని అలాగే తీసుకోవడం వల్ల పొట్టుతీసిన వాటితో పోలిస్తే తక్కువగా బరువు పెరుగుతారని, అందువల్ల ఇన్సులిన్ విడుదల యంత్రాంగం కూడా నియంత్రితంగా పనిచేస్తూ పూర్తిస్థాయి ఆరోగ్యకరంగా ఉంటుందంటున్నారు పరిశోధకులు 'అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్'లో ప్రచురితమైంది. ఇలా తినడం వల్ల ఊబకాయం తగ్గడంతో పాటు స్థూలకాయంతో వచ్చే అనేక అనర్థాలనూ తగ్గించుకోవచ్చన్నది పరిశోధకుల మాట.

## అందం కోసం బ్యూటీ పార్లర్స్ కే వెళ్లాలా ఏంటి..?

# అవిసె గింజలతో కూడా సాధ్యం..!

అవిసె గింజలు చాలా ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్లే ప్రతి ఇంట్లో వీటిని విరివిగా ఉపయోగిస్తూ ఉంటారు. వీటిలో ఉండే ఓమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్ అందాన్ని రెట్టింపు చేయడంలో సహాయపడతాయి. అవిసె గింజలను మూడు నుంచి నాలుగు గంటలు నీటిలో నానబెట్టి అనంతరం పేస్ట్ లాగా తయారు చేసుకోవాలి. దీన్ని ముఖానికి అప్లై చేయడంతో ముఖం అండ్ మెడ అందంగా తయారవుతుంది. అవిస గింజల పేస్ట్ ను లేదా జల్ ను తరచూ మీ చర్మంపై రాసుకోవడం ద్వారా చర్మం బిగుతుగా మారుతుంది. అదేవిధంగా నిత్యం యవ్వనంగా ఉండవచ్చు. అవిస గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టి అనంతరం రోజ్ వాటర్ లో కలిపి ఫేస్ ప్యాక్ వేసుకోవచ్చు. దీన్ని ముఖానికి అప్లై చేయడం ద్వారా మెరిసే చర్మం మీ సొంతం అవుతుంది. బయట చర్మంతో పాటు లోపలి చర్మం ఆరోగ్యంగా ఉంటేనే ముఖంపై సహజమైన మెరుపు కనిపిస్తుంది. అవిసె గింజల పొడిని ఒక గుడ్డు తెల్ల సోనాలో కలిపి ఫేస్ ప్యాక్ గా ఉపయోగిస్తే చర్మం లోపల నుంచి ఆరోగ్యంగా మారుతుందని నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. అదేవిధంగా అవిస గింజల నూనెను ఉపయోగించడంతో మీ జుట్టు బలంగా మారుతుంది కూడా. అదేవిధంగా మెరిసే కురుల కోసం ఈ నూనెను తలచు ఉపయోగించవచ్చు. అవిసె గింజలతో తయారు చేసిన హెయిర్ జెల్ తో జుట్టు కుదుళ్ళు బలంగా తయారవుతాయి. జుట్టు ఒత్తుగా కూడా పెరుగుతుంది. ఇక పచ్చి అవిసె గింజలు రోజు తినడం ద్వారా మీ జుట్టు ఆరోగ్యంగా మెరుగుపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ ఈ గుణాలు మన జుట్టుకి అండ్ శరీరానికి బాగా తోడ్పడతాయి. అవిస గింజలతో చేసే హెయిర్ ప్యాక్ చుండ్రు సమస్యను తగ్గిస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల అవిసె గింజలను పొడి చేసుకుని అందులో 1/2 కప్పు పెరుగు అండ్ నాలుగు చుక్కల నూనె వేసుకుని మీ జుట్టుకు పట్టిస్తే మీ జుట్టు మృదువుగా అండ్ చుండ్రు పోతుంది కూడా. ఇన్ని ఉపయోగాలున్న అవిస గింజలను ప్రతి రోజు కాకపోయినా వారానికి రెండు రోజులు మీ మొఖానికి అండ్ హెయిర్ కి అప్లై చేసి ఈ అద్భుతమైన బెనిఫిట్స్ ని మీ సొంతం చేసుకోండి.



# కొత్త సిమ్ కార్డ్ రూల్స్!..



ఒకే పేరుతో అనేక సిమ్ కార్డులను తీసుకోవడం వల్ల ఇప్పుడు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. టెలికామ్ చట్టంలో పేర్కొన్నదానికంటే కూడా ఎక్కువ సిమ్ కార్డులను తీసుకుంటే భారీ జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. పదేపదే నిబంధనను ఉల్లంఘిస్తే జైలుకు కూడా వెళ్లాల్సి వస్తుంది. ఒక వ్యక్తి ఎన్ని సిమ్ కార్డులను తీసుకోవచ్చు. ఒక పేరు మీద ఎన్ని సిమ్ కార్డులున్నాయని ఎలా తెలుసుకోవాలి అనే వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం. ఒక వ్యక్తి ఎన్ని సిమ్ కార్డులను తీసుకోవాలి అనే అంశం, వారు ఎక్కడ సిమ్ కార్డు తీసుకుంటున్నారనే దానిపై ఆధారపడి ఉంటుంది. అయితే సాధారణంగా ఒక వ్యక్తి తొమ్మిది సిమ్ కార్డులను తీసుకోవచ్చు. అయితే జమ్మూ & కాశ్మీర్, అస్సాం, ఈశాన్య లైసెన్స్‌డ్ సర్వీస్ ఏరియాలలో అయితే ఒక వ్యక్తి ఆరు సిమ్ కార్డులను మాత్రమే తీసుకోవాలి. కొత్త టెలికమ్యూనికేషన్స్ యాక్ట్ 2023 ఈ నిబంధనలను అమలులోకి తెచ్చింది. కొత్త టెలికమ్యూనికేషన్స్ యాక్ట్ 2023 ఈ నిబంధనలను ఉల్లంఘించి.. నిర్ణయించిన సంఖ్యకంటే ఎక్కువ సిమ్ కార్డులను కలిగి ఉంటే వారికి జరిమానా విధించే అవకాశం ఉంది. ఆ తరువాత మళ్ళీ ఈ రూల్ అతిక్రమిస్తే మొదటిసారి నేరానికి రూ. 50000 వరకు జరిమానా విధిస్తారు. ఆ తరువాత మళ్ళీ రిపీట్ అయితే.. రూ. 2 లక్షల జరిమానా విధిస్తారు. కొన్ని సందర్భాల్లో జైలుపాలయ్యే అవకాశం కూడా ఉంది. కొత్త టెలికమ్యూనికేషన్స్ యాక్ట్ 2023 ప్రకారం.. మోసం, చీటింగ్ చేయడానికి సిమ్ కార్డ్‌లను ఉపయోగిస్తే, అటువంటి వారికి 3 సంవత్సరాలు జైలు శిక్ష, రూ. 50000 జరిమానా విధిస్తారు. కొన్ని సందర్భాల్లో జైలు శిక్ష, జరిమానా రెండూ పడే అవకాశం ఉంది. ఒక వ్యక్తి పేరు మీద ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయని తెలుసుకోవడానికి ప్రభుత్వం 'సంచార్ సాథీ' అనే ప్రత్యేక పోర్టల్‌ని ప్రవేశపెట్టింది. ఇందులో మీ పేరు మీద ఎన్ని సిమ్ కార్డ్‌లు రిజిస్టర్ అయ్యాయో చాలా సులభంగా చెక్ చేసుకోవచ్చు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 22 - 06 - 2025

## మామిడి ఆకులతో ఇంటి చిట్కాలు ఎన్ని వ్యాధులను తగ్గించుకోవచ్చో తెలుసా



వేసవి కాలంలో మనకు మామిడి పండ్లు లభిస్తాయి. సీజనల్ ఫ్రూట్ అయిన ఈ పండ్లను వేసవి కాలంలో తింటే అనేక లాభాలను పొందవచ్చు. మామిడి పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవన్నీ మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మామిడి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అజీర్తి, అసిడిటీ, మలబద్దకం ఉన్నవారు మామిడి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. మామిడి పండ్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. అయితే కేవలం పండ్లే కాదు, మామిడి ఆకులు కూడా మనకు ఎన్నో లాభాలను అందిస్తాయి. ఆయుర్వేద ప్రకారం ఈ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి అనేక వ్యాధులను నయం చేసేందుకు దోహద పడతాయి.

**షుగర్ పూర్తిగా మాయం..**

డయాబెటిస్ ఉన్నవారికి మామిడి ఆకులను ఒక వరంగా చెప్పవచ్చు. 10 నుంచి 15 మామిడి ఆకులను తీసుకుని బాగా కడిగి ఒక పాత్రలోని నీటిలో వాటిని వేసి ఆ నీళ్లను బాగా మరిగించాలి. అనంతరం ఆ నీళ్లను చల్లార్చి రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయం ఆ నీటిని వడకట్టి పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాలి. ఇలా రోజూ చేస్తుంటే కొద్ది రోజుల్లోనే ఫలితం కనిపిస్తుంది. షుగర్ లెవల్స్ పూర్తిగా అదుపులోకి వస్తాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. అయితే ఇలా నీళ్లను తయారు చేసే సదుపాయం లేని వారు మామిడి ఆకులను నీడలో ఎండబెట్టి పొడిగా చేసి దాన్ని నిల్వ చేసుకోవాలి. ఈ పొడిని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి ఉదయం పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాలి. షుగర్ మరీ ఎక్కువగా ఉన్నవారు రాత్రి పూట భోజనానికి ముందు కూడా ఈ నీళ్లను తాగాలి. ఇలా చేస్తున్నా కూడా షుగర్ అదుపులోకి వస్తుంది.

**చర్మ సమస్యలకు..**

మామిడి ఆకులను కొన్ని తీసుకుని నీడలో ఎండబెట్టాలి. ఆ ఆకులను పొడిగా చేయాలి. అనంతరం ఆ పొడిని పెనంపై వేయించి బూడిదలా మార్చాలి. అందులో కాస్త కొబ్బరినూనె కలిపి మెత్తని పేస్ట్‌లా మార్చాలి. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే మొటిమలు తగ్గిపోతాయి. దీన్ని రాత్రి పూట మొటిమలపై రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. దీంతో మొటిమలు తగ్గుతాయి. ఈ మిశ్రమం గాయాలు, పుండ్లు మానేందుకు కూడా పనిచేస్తుంది. మామిడి ఆకులను నీటితో కలిపి మెత్తగా నూరి పేస్ట్‌లా చేయాలి. అందులో కాస్త పెరుగు కలిపి ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి రాయాలి. 15-20 నిమిషాలు ఆగిన తరువాత గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే ముఖంపై ఉండే డల్ నెస్ తగ్గుతుంది. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖం అందంగా కనిపిస్తుంది.

**జుట్టు పెరిగేందుకు..**

మామిడి ఆకులను నీటితో కలిపి మెత్తగా నూరి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమంలో కాస్త ఆలివ్ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని హెయిర్ ప్యాక్‌లా జుట్టుకు బాగా రాయాలి. 20 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. తరచూ ఈ హెయిర్ ప్యాక్‌ను ఉపయోగిస్తుంటే శిరోజాలు కాంతివంతంగా మారి మెరుస్తాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. చుండ్రు తగ్గిపోతుంది. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను మీరు స్నానం చేసే నీటిలో కలిపి ఆ నీటితో స్నానం చేయండి. దీంతో చర్మంపై ఉండే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా దురద నుంచి ఉపశమనం లభిస్తుంది. మామిడి ఆకులను నీటితో కలిపి నూరి మెత్తని పేస్ట్‌లా చేసి అందులో కాస్త కొబ్బరినూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి.

**ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..**

మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీటిలో కాస్త తేనె కలిపి తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభించి రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. మామిడి ఆకుల నుంచి రసం తీసి దాన్ని కొద్దిగా వేడి చేయాలి. ఆ రసాన్ని ఒకటి లేదా రెండు చుక్కల చొప్పున చెవిలో వేయాలి. దీంతో చెవి నొప్పి, చెవి ఇన్ఫెక్షన్ తగ్గుతాయి. మామిడి ఆకులను కాల్చగా వచ్చే పొగను పీలుస్తుంటే వెక్కిళ్లు తగ్గిపోతాయి. గొంతులో గరగర, మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఒక కప్పు మోతాదులో రోజూ తాగుతుంటే బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ మిశ్రమం ఎంతో మేలు చేస్తుంది. ఇలా మామిడి ఆకులతో అనేక చిట్కాలను పాటించి అనేక వ్యాధులను తగ్గించుకోవచ్చు. అయితే అలర్జీలు ఉన్నవారు మామిడి ఆకులను ఉపయోగించకూడదు.

## గుండె జబ్బులు రావొద్దంటే ఇవి తినాల్సిందే..! ఇంకా ఎన్ని లాభాలో తెలుసా..?



పిస్తాపప్పులు అనేక పోషకాలను అందించే అద్భుత ఆహారం. వీటి ద్వారా శరీరానికి ఆరోగ్యం, కంటి ఆరోగ్యం, హృదయ ఆరోగ్యం, మెదడు ఆరోగ్యం పెరుగుతాయి. విటమిన్ 6, యాంటీ ఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు వంటి పోషకాలు ఇందులో అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడంలో సహాయపడతాయి, అనేక రుగ్మతల నుండి రక్షిస్తాయి. పిస్తాపప్పులలో విటమిన్లు, ఖనిజాలు, ఇతర అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయి. పిస్తాపప్పులలో ఉండే విటమిన్ 6 రక్తంలో హిమోగ్లోబిన్ పెరగడానికి సహాయపడుతుంది. హిమోగ్లోబిన్ పెరిగితే శరీర కణాలకు ఆక్సిజన్ సమృద్ధిగా అందుతుంది. ఆక్సిజన్ సరిపడా అందడం వల్ల శరీరంలోని అన్ని అవయవాలు సక్రమంగా పనిచేస్తాయి. రోగనిరోధక శక్తి బలపడటానికి పిస్తాపప్పులు సహకరిస్తాయి. దీని వల్ల చిన్న చిన్న వైరల్ వ్యాధుల నుంచి శరీరం రక్షించబడుతుంది. ఒక అమెరికన్ విశ్వవిద్యాలయం. చేసిన అధ్యయనం ప్రకారం పిస్తాపప్పులు కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తేలింది. పిస్తాపప్పులలో లుటిన్, జియాక్సంతిన్ అనే సూక్ష్మపోషకాలు ఉంటాయి. గుడ్లలో కేవలం లుటిన్ మాత్రమే ఉంటుంది. కానీ పిస్తాపప్పులలో రెండు సూక్ష్మపోషకాలు కలిసి పనిచేస్తాయి. ఇవి కంటి రెటీనా ఆరోగ్యాన్ని కాపాడటంలో ముఖ్యమైనవి. కంటి చూపు మందగించకుండా చూసుకోవాలంటే పిస్తాపప్పులు సహాయపడతాయి. వయస్సు పెరుగుతున్నప్పుడు వచ్చే మాక్యులర్ డిజనరేషన్ వంటి కంటి సమస్యలు తగ్గడానికి ఇది సహకరిస్తుంది. పిస్తాపప్పులలో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇవి హృదయ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మంచి కొవ్వులు అయిన మోనో, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. దీని వల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. అదనంగా శరీరంలోని శక్తి స్థాయిని పెంచటానికి కూడా ఇవి ఉపయోగకరంగా ఉంటాయి. ఆరోగ్యవంతమైన జీవనవిధానాన్ని అలవర్చుకోవాలంటే పిస్తాపప్పులు ఖచ్చితంగా తినాలి. వృద్ధాప్యంలో దృష్టి మందగించడాన్ని చాలా మంది ఎదుర్కొంటారు. ఈ సమస్యను తగ్గించడంలో పిస్తాపప్పులు సహాయపడతాయి. 57 గ్రాముల పిస్తాపప్పులను 12 వారాల పాటు నిరంతరం తినడం వల్ల రెటీనా ఆరోగ్యం మెరుగుపడుతుందని పరిశోధనలు వెల్లడించాయి. రెటీనా బలంగా ఉంటే కంటి చూపు క్రమంగా మెరుగవుతుంది. దీని వల్ల వృద్ధులు తమ దైనందిన జీవితంలో తక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటారు. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే పిస్తాపప్పులను ఆహారంలో చేర్చడం మంచిది. పిస్తాపప్పులలో ఉండే మరికొన్ని పోషకాలు మెదడుకు మేలు చేస్తాయి. జ్ఞాపకశక్తి సంబంధిత సమస్యలు తగ్గించడంలో పిస్తాపప్పులు ఉపయోగపడతాయి. మతిమరుపు, అల్జీమర్ వంటి వ్యాధుల బారిన పడకుండా ఉండటానికి ఇవి సహాయపడతాయి. మెదడు ఉత్తమంగా పనిచేయడానికి అవసరమైన పోషకాలను పిస్తాపప్పులు అందిస్తాయి. రోజూ కొంతమేర పిస్తాపప్పులను తీసుకోవడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. విద్యార్థులు, వృద్ధులు సమానంగా దీని ప్రయోజనాలను పొందగలుగుతారు.

## లో బీపీ ఉందా..? అందుకు కారణాలు ఏమిటి, దాని లక్షణాలు, ఏ ఆహారం తినాలో తెలుసుకోండి..!

ప్రస్తుతం చాలా మందికి హైబీపీ వస్తున్న విషయం విదితమే. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. అయితే కొందరు లో బీపీతో కూడా బాధ పడుతుంటారు. లో బీపీ సమస్య ఉంటే కొందరిలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ కొందరికి మాత్రం పలు లక్షణాలు కనిపిస్తుంటాయి. లో బీపీ సమస్య వచ్చేందుకు కూడా కొన్ని కారణాలు ఉంటాయి. అయితే లక్షణాలు లేకుండా లోబీపీ ఉంటే పెద్దగా ఆందోళన చెందాల్సిన పనిలేదని, కానీ లక్షణాలతో లో బీపీ ఉంటే మాత్రం కచ్చితంగా జాగ్రత్తలను పాటించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. డీహైడ్రేషన్ బారిన పడిన వారిలో సహజంగానే లో బీపీ వస్తుంటుంది. శరీరంలోని ద్రవాలు వేడి లేదా పలు ఇతర కారణాల వల్ల త్వరగా ఖర్చవుతాయి. దీంతో ఎలక్ట్రోలైట్స్ అసమతుల్యత ఏర్పడుతుంది. ఫలితంగా డీ హైడ్రేషన్ బారిన పడతారు. ఇలాంటి సమయాల్లో లో బీపీ వస్తే మాత్రం చాలా ప్రమాదమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**కారణాలు ఇవే..**

కొందరు రోజంతా ఎలాంటి పనిచేయకుండా బద్దకంగా ఉంటారు. లేదా నిరంతరం కంప్యూటర్ ఎదుట కూర్చుని పనిచేస్తూ ఎలాంటి వ్యాయామం కూడా చేయరు. అలాగే నిద్ర కూడా ఎక్కువగా పోతుంటారు. అతిగా నిద్రిస్తుంటారు. దీంతో శరీర హృదయ సంబంధ వ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. రక్త సరఫరా సరిగ్గా ఉండదు. ఇది లో బీపీకి దారి తీస్తుంది. గర్భంతో ఉన్న మహిళలు కూడా కొన్ని సార్లు లోబీపీ బారిన పడే అవకాశాలు ఉంటాయి.



గర్భంతో ఉన్న సమయంలో మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత కొన్ని సార్లు ఏర్పడుతుంది. దీంతో రక్త నాళాలు వెడల్పుగా మారుతాయి. దీని వల్ల బీపీ తగ్గుతుంది. అయితే ఎలాంటి లక్షణాలు లేకుండా లో బీపీ ఉంటే కంగారు పడాల్సిన పనిలేదు. కానీ ఏవైనా లక్షణాలు ఉంటే మాత్రం కచ్చితంగా డాక్టర్‌ను కలవాల్సి ఉంటుంది.

**లక్షణాలు..**

వయస్సు మీద పడడం, గుండె సంబంధిత సమస్యలు ఉండడం, గుండె సాధారణం కన్నా తక్కువ వేగంగా కొట్టుకోవడం, హార్ట్ ఫెయిల్యూర్ అవడం, థైరాయిడ్ సమస్యలు, షుగర్ లెవల్స్ పడిపోవడం, పోషకాహార లోపం వంటి కారణాల వల్ల కూడా లోబీపీ వస్తుంది. లోబీపీ వచ్చిన.ప్పుడు కొందరిలో లక్షణాలు కనిపించవు. కానీ కొందరిలో లక్షణాలు కనిపిస్తాయి. లో బీపీ ఉన్నవారిలో తల తిరిగినట్లు అనిపిస్తుంది. కొందరికి స్పృహ కోల్పోతున్నట్లు అవుతుంది. కంటి చూపు మసకగా మారుతుంది. తీవ్రమైన అలసట, నీరసం వస్తాయి. వికారంగా ఉంటుంది. చేసే పనిమీద ధ్యాస పెట్టడం కష్టంగా మారుతుంది. ఆందోళన, కంగారు ఉంటాయి. శరీరం చల్లగా మారుతుంది. పొట్టలో అసౌకర్యం ఏర్పడుతుంది. ఈ లక్షణాలు తరచూ కనిపిస్తూ బీపీ తక్కువగా ఉంటే మాత్రం కచ్చితంగా చికిత్సను తీసుకోవాల్సి ఉంటుంది.

**తీసుకోవాల్సిన ఆహారం..**

లో బీపీ ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మందులను వాడాలి. అలాగే పలు రకాల ఆహారాలను తరచూ తీసుకోవడం వల్ల కూడా ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. హైబీపీ మాదిరిగా లోబీపీ మరీ అత్యంత ప్రమాదకరం ఏమీ కాకపోయినా లక్షణాలు తరచూ కనిపిస్తుంటే మాత్రం అశ్రద్ధ చేయకూడదు. ఇక లో బీపీ ఉన్నవారు సోడియం ఉండే ఆహారాలను తీసుకోవాలి. ముఖ్యంగా కాస్త ఉప్పు వేసి వేయించిన పల్లీలు, బాదంపప్పు, వాల్ నట్స్, జీడిపప్పు వంటివి తినాలి. అలాగే ఊరగాయలను ఆహారంలో భాగం చేసుకోవాలి. సముద్రపు ఉప్పు లేదా హిమాలయన్ సాల్ట్‌ను ఉపయోగించాలి. నీళ్లను ఎక్కువగా తాగుతుండాలి. ఎలక్ట్రోలైట్స్ అధికంగా ఉండే కొబ్బరి నీళ్లను సేవించాలి. పండ్ల రసాలను తాగుతున్నా ఫలితం ఉంటుంది. మోతాదులో టీ, కాఫీలను తాగవచ్చు. డార్క్ చాకొలెట్‌లను తింటే వాటిల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ బీపీని కంట్రోల్ చేస్తాయి. ఇలా లో బీపీ ఉన్నవారు పలు జాగ్రత్తలను పాటిస్తే ఈ సమస్య నుంచి సురక్షితంగా ఉండవచ్చు.


# పరిధి దాటని తెలుగు కవిత




నేటి తెలుగు కవిత్వాన్ని ఐదారు దశాబ్దాల కిందటి కవిత్వంతో పోల్చి చూస్తే, అందులో చెప్పుకోదగిన పరిణతి ఏర్పడిందన్నది వాస్తవమే. అయితే, దానికి కారణం చాలావరకు కాలానుగతమైనదే అని చెప్పాలి. సంప్రదాయ రచనారీతి నుంచి పక్కకు తొలగి, అభివ్యక్తి విధానంలో కొత్తదనం, ఔన్నత్యం సాధించడమన్నది ఇతర భారతీయ భాషల్లో ఎలా జరిగిందో తెలుగులో కూడా అలానే జరిగింది. అయినా ఇది సంతోషించదగిన విషయమే. కానీ, తెలుగు కవిత్వంలో వస్తువైవిధ్యం, శిల్పవైవిధ్యం పెరగాలి. ఈ రెండు వైవిధ్యాలు ఇప్పుడు లేవా? అని ప్రశ్నిస్తే ఎందుకు లేవు, ఉన్నాయి. కానీ, అవి ఒక పరిమితికి లోబడి వృత్తపరిధిని దాటలేకపోతున్నాయి, అన్నది సమాధానం. ఇతర భాషల్లోని కవిత్వంలో చోటుచేసుకుంటున్న వస్తుశిల్పాల్లోని వైవిధ్యాన్ని పరిశీలిస్తే తప్ప ఈ సత్యాన్ని గ్రహించలేం. ఆంగ్లకవిత్వాన్ని, బెంగాలీ, అస్సామీ, ఒడియా, పంజాబీ, కన్నడం, త మిళం, మలయాళం లాంటి భారతీయ భాషల కవిత్వ ఆంగ్లానువాదాలనూ ఉన్నత స్థాయి పత్రికల్లో చదవడం ద్వారా ఈ ఉటంకింపు లోని సత్యాన్ని రూఢి చేసుకోవచ్చు. ఆ పత్రికల్లో తెలుగు కవితల ఆంగ్లానువాదాలు అత్యంత అరుదుగా అచ్చవుతాయి. కాబట్టి జాతీయ, అంతర్జాతీయ స్థాయి కవిత్వాన్ని చదవడమే కాకుండా దాన్ని జాగ్రత్తగా పరిశీలించాలన్న మాట. లేకపోతే ఆ భాషల కవిత్వంలోని కొత్త ధోరణులు మనకు పరిచయం కావు. వాటిని చదివితే తప్ప, కవిత్వాన్ని ఇట్లా కూడా రాయొచ్చా అని విస్తుపోయే అవకాశం ఎక్కడినుంచి వస్తుంది!? ఏదైతే మన మస్తిష్కానికి తెలియదో, దాన్ని మన కళ్లు దర్శించలేవు అన్నాడొక మహానుభావుడు. కొత్త రీతులతో పరిచయం మనం కూడా కొత్తపుంతలు తొక్కేలా చేసి, ప్రయోజనాన్ని చేకూర్చుతుంది. 'పద్ధతులను/ధోరణులను' అనుసరిస్తూ రాసినంత మాత్రాన ఎవరి రచనలైనా కాపీ రచనలు అయిపోవు. తెలుగు కవిత్వపు స్థాయి ఇతర భాషల్లో కన్న తక్కువగా ఉన్నదని అనడం లేదు. వస్తువైవిధ్యం, శిల్ప వైవిధ్యం పెరగాలనేదే ఇక్కడ చెప్పదల్చుకున్న ముఖ్య ఉద్దేశం. ఎప్పుడైతే సామాజికత, సామాజిక ప్రయోజనం, సామాజిక స్పృహ కవిత్వంలో తప్పనిసరిగా ఉండవలసిన అంశాలు అనే అభిప్రాయాన్ని స్థిరపరచుకుంటామో, అప్పుడే మన కవిత్వంలో వస్తువులు సగానికి పైగా అదృశ్యమవుతాయి. అదేవిధంగా ప్రేమ, బాల్యం, అమ్మ, నాన్న, పుట్టిన ఊరు వీటి గురించే పదేపదే రాయడం వల్ల అవి అరిగిపోయిన వస్తువులుగా మారిపోతాయి.. మారిపోయాయి కూడా. సామాజికతను కలిగిన వస్తువులతో కవిత్వం రాయడం మంచిదే కానీ, తక్కినవి తప్పకుండా నిరసించదగినవి అని అనలేం కదా! కాబట్టి, అన్నిరకాల అంశాలనూ స్వీకరించగల దృక్పథాన్ని అలవర్చుకుంటే, కవిత్వంలో వస్తువైవిధ్యం పెరుగుతుంది. ఒకే వస్తువును తీసుకుని కవితలు రాయడమనేది సాధారణంగా జరగదు కానీ, 'ఒకే రకానికి చెందిన' వస్తువులను తీసుకుని రాయడం ఇప్పుడు తరచుగా జరుగుతున్నది. పర్సనల్ కవిత్వం, కంప్లయింట్ కవిత్వం, టెంప్లేట్ కవిత్వం పుంఖానుపుంఖాలుగా వెలువడుతున్నాయి. రాయడానికి ఈ ప్రపంచంలో కొన్ని వందల వస్తువులున్నా అవే అవే అంశాలను మళ్లీ మళ్లీ ఎంచుకోవడం సాధారణమైపోయింది. పాత అంశాలనే వస్తువులుగా స్వీకరించినా శైలిలో గాని, శిల్పంలో గాని ఏదైనా కొత్తదనాన్ని ప్రవేశపెడితే, అది కొంతవరకు నయం. అలా కానిపక్షంలో కొంతకాలం తర్వాత మన కవిత్వంలో మొనాటనీ (ఏకరూపత తాలూకు విసుగు) ఏర్పడుతుంది. శిల్పంలో విశిష్టతను సాధించడం కష్టమైన పని. కానీ, శ్రేష్ఠమైన శిల్పం వల్లనే కవిత్వానికి గరిమ సిద్ధిస్తుంది. ఒక వ్యక్తిని కవిగా చేసేది శిల్పమే. శిల్పశ్రేష్ఠత ప్రతిభకు నిదర్శనం అన్నది వివాదరహితమైన విషయం. మంచి వస్తువును స్వీకరించేందుకు ప్రతిభ అవసరం లేదని కూడా చెప్పవచ్చు. మంచి వస్తువును ఎంచుకుని దాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో ప్రతిభ ఉంటుంది కానీ, కేవలం వస్తువును ఎంపిక చేసుకోవడంలోనే ఉండదు. కవిత్వం కోసం మంచి వస్తువులను స్వీకరిస్తే అది కవిని 'మంచి వ్యక్తి'గా, లేదా అభ్యుదయ వ్యక్తిగా నిలబెట్టే అవకాశముంది. శిల్పం చాలా ముఖ్యమైనదని చెప్పినంత మాత్రాన వస్తువును చిన్నచూపు చూసే అవసరం లేదు. వస్తువు, శిల్పం రెండూ బాగుండాలి. కానీ, మనం అనుకునేవే మంచి వస్తువులు కానవసరం లేదని గ్రహించాలి. కళ, శిల్పం అనే మాటలు ఇవాళ తిట్టుపదాలైపోయి, వస్తువు, సామాజికతలు అధిక అభిమానాన్ని చూరగొంటున్నాయి. ఒకవేళ సామాజికత అవసరం అని చెప్పినా, అది ఒకే రకమైనదిగా ఎందుకుండాలి? బడుగు జీవుల మీద సహానుభూతితో రాయడం, సంపన్నులనూ దోపిడీదారులనూ విమర్శిస్తూ, నిరసిస్తూ రాయడం, లోకంలోని అన్యాయాలను అపసవ్యతలను చీల్చి చెండాడటం వీటిని మాత్రమే సామాజికతతో కూడిన రచనా విధానాలుగా పరిగణించాలా? సమాజంతో సంబంధం కలిగి ఉన్న మరెన్నో ఇతర విషయాలను కవితా వస్తువులుగా ఎన్నుకుంటే, సామాజికతను చొప్పించడంతో పాటు వైవిధ్యాన్ని చూపినవాళ్లమవుతాం. ఉదాహరణకు, ఏనుగు నరసింహారెడ్డి రాసిన 'గాయపడ్డాకే' అనే కవితను పరిశీలిద్దాం. అందులోని కొన్ని పంక్తులను ఇక్కడ ఇస్తున్నాను.

**చదవండి:** దారిలో నడుస్తుంటే 'చక్కగా నడవరాదా' అంటారొకరువాహనం మీద పోతుంటే డ్రైవింగ్ ఎక్కడ నేర్చుకున్నావంటారొకరు ఏదైనా వస్తువు ధర అడుగుతుంటే నీకు బేరం చేయడం వచ్చా అని దెప్పిపొడుస్తుంది ఆవిడ అన్ని చురకత్తుల్ని తప్పించుకోవాలనుకుంటాను చివరికి గాయపడ్డాకే ఇల్లు చేరుకుంటాను ఈ కవితలో సామాజికత లేదని చెప్పగలమా? ఇటువంటి కవితలు మరెన్నో కూడా మన సాహిత్యంలో ఉంటాయి. దీన్ని కేవలం ఒక శాంపిల్‌గా చూపిస్తున్నాను. కవిత్వంలో సామాజికత లేనంత మాత్రాన కవిత్వ ఊహలోని విశిష్టతను, వినూత్నత్వాన్ని ఇష్టపడకూడదా? ఏ కొత్తదనమూ లేని, అరిగిపోయిన వస్తువులతో రాసిన కవిత్వాన్ని అభిమానిస్తాం కానీ, కల్పనలో వైవిధ్యాన్ని చూపించే కవితలను సామాజికత లేదనే నెపంతో తిరస్కరిస్తాం చిత్రంగా! కేవలం నవ్యత కారణంగానైనా అటువంటి కవిత్వాన్ని అభినందించవచ్చు. శంభు ఆర్ రాసిన ఆంగ్ల కవితకు తెలుగు అనువాదంలోని ఒక భాగాన్ని ఇస్తున్నాను. చదివి, వస్తువులోని %ఋుతీఅవ్ం% ని ఆనందించండి. ఫుట్ పాత్ మీదనుండి రోడ్డుమీదికి అడుగు వేస్తూ, పెద్ద వానచినుకులను సామూహిక ఆత్మహత్యల నుండి రక్షించేందుకు నా గొడుగును విప్పుతాను ఆభిజాత్యం అతిగా వున్న చినుకులు పైన మెరిసే లోహపు శలాక మొనమీద దూకి తమను తాము అంతమొందించుకుంటాయి మిగతావి టప్పుమని మెత్తని శబ్దం చేస్తూ నల్లని గుడ్డమీద పడుతై సామాజికత అనే విషయాన్ని పక్కనపెట్టి చూస్తే, (లాగా)ను వస్తువు చేసుకుని ఆంగ్ల కవితను రాశాడొకాయన! అదేవిధంగా మరి అనేది ఒక ఆంగ్లకథకు శీర్షిక. నిజానికి ఈ రెండు ఆత్మాశ్రయ రచనలు కావు. సమాజపు పోకడలతో పరోక్షమైన సంబంధం కలిగి ఉన్నవే. అనే ప్రశ్నను ఇతివృత్తం చేసుకొని కథను అల్లడం ఎంత అపురూపమైన విషయం! ఈ కవిత, కథలు జాతీయ స్థాయిని కలిగిన ప్రసిద్ధ పత్రికల్లో వచ్చాయి. ఇట్లా అరుదైన చిన్న అంశాలను వస్తువులుగా, ఇతివృత్తాలుగా చేసుకుని వాటి చుట్టూ మంచి శిల్పాన్ని అల్లుతూ రచనలు చేయడం వస్తువైవిధ్యానికి, శిల్పవైవిధ్యానికి తోడ్పడుతుంది. అయితే, అలా రాయడం వల్ల సమాజానికి ఏం ప్రయోజనం చేకూరుతుంది, అనే ఒక ప్రశ్న తలెత్తుతుంది ఇక్కడ. సమాజానికి పెద్దమొత్తంలో చేకూరకపోయినా సాహిత్యానికి చేకూరుతుంది కదా అంటే, అది వృథా అనేవాళ్లుంటారు మనలో చాలా మంది. అంటే ఒకే పద్ధతిలో డైరెక్ట్‌గా రాసినవే మంచివి అని అర్థం. ఇట్లాంటి వైఖరి వలన తెలుగు కవిత్వంలో వస్తుశిల్పాల వైవిధ్యం కొరవడుతున్నది. ఒకే వస్తువును తీసుకుని కవితలు రాయడమనేది సాధారణంగా జరగదు కానీ, 'ఒకే రకానికి చెందిన' వస్తువులను తీసుకుని రాయడం ఇప్పుడు తరచుగా జరుగుతున్నది. పర్సనల్ కవిత్వం, కంప్లయింట్ కవిత్వం, టెంప్లేట్ కవిత్వం పుంఖానుపుంఖాలుగా వెలువడుతున్నాయి. రాయడానికి ఈ ప్రపంచంలో కొన్ని వందల వస్తువులున్నా అవే అవే అంశాలను మళ్లీ మళ్లీ ఎంచుకోవడం సాధారణమైపోయింది.

# సింధు గంగా.. రెండింటిలో ఏ నది పెద్దది?





పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి తర్వాత సింధు జల ఒప్పందాన్ని నిలిపివేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం నుండి, సింధు నది వార్తల్లో నిలిచింది. దాదాపు 3000 కిలోమీటర్ల పొడవున్న ఈ నదిని పాకిస్తాన్ జీవనాధారంగా పరిగణిస్తారు. గంగా నదిని భారతదేశం జీవనాధారంగా పరిగణిస్తున్నట్లే.. కోట్ల విలువైన వ్యాపారం సింధు నది నీటితోనే నడుస్తుంది. సింధు - గంగా నది రెండింటిలో ఏ నది పెద్దది? ఏ నది నీరు ఎక్కువగా ప్రవహిస్తుంది? రెండు నదుల గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుందాం. సింధు - గంగా.. రెండు నదులు హిమాలయాల ఒడి నుంచే ఉద్భవించాయి. కానీ వాటి దిశలు మాత్రం పూర్తి భిన్నంగా ఉంటాయి. నదుల విభజనలాగే దేశాలు కూడా విడిపోయాయి. కానీ కోట్లాది మంది ప్రజలు ఈ రెండు నదుల నీటిపై ఆధారపడి ఉన్నారు.

సింధు - గంగా.. రెండు నదులు హిమాలయాల ఒడి నుంచే ఉద్భవించాయి. కానీ వాటి దిశలు మాత్రం పూర్తి భిన్నంగా ఉంటాయి. నదుల విభజనలాగే దేశాలు కూడా విడిపోయాయి. కానీ కోట్లాది మంది ప్రజలు ఈ రెండు నదుల నీటిపై ఆధారపడి ఉన్నారు.

1 / 6

సింధు నది దాని మూలమైన చైనాలోని బోఖర్ చు హిమానీనదం నుంచి అరేబియా సముద్రం వరకు 3180 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. సింధు నది సెకనుకు సగటున 6000 నుండి 7000 క్యూబిక్ మీటర్ల నీటిని (క్యూసెక్స్) తనతో ప్రయాణంలో తీసుకువెళుతుంది.



సింధు నది దాని మూలమైన చైనాలోని బోఖర్ చు హిమానీనదం నుంచి అరేబియా సముద్రం వరకు 3180 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. సింధు నది సెకనుకు సగటున 6000 నుండి 7000 క్యూబిక్ మీటర్ల నీటిని (క్యూసెక్స్) తనతో ప్రయాణంలో తీసుకువెళుతుంది.

2 / 6

గంగా నది తన జన్మస్థలమైన గంగోత్రి హిమానీనదం నుంచి బంగాళాఖాతం వరకు 2,252 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. గంగా నది సెకనుకు సగటున 12,000 నుండి 16,000 క్యూబిక్ మీటర్ల నీటిని తనతో పాటు బంగాళాఖాతం వైపుగా తీసుకువెళుతుంది. భారతదేశంలో సింధు నది 710 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉన్నందున గంగా నది సింధు కంటే పెద్దదిగా పరిగణించడం జరిగింది.

గంగా నది తన జన్మస్థలమైన గంగోత్రి హిమానీనదం నుంచి బంగాళాఖాతం వరకు 2,252 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. గంగా నది సెకనుకు సగటున 12,000 నుండి 16,000 క్యూబిక్ మీటర్ల నీటిని తనతో పాటు బంగాళాఖాతం వైపుగా తీసుకువెళుతుంది. భారతదేశంలో సింధు నది 710 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉన్నందున గంగా నది సింధు కంటే పెద్దదిగా పరిగణించడం జరిగింది.

3 / 6

సింధు నది టిబెట్ (చైనా) నుండి ప్రారంభమై భారతదేశంలోకి ప్రవేశిస్తుంది. ఆ తరువాత పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ద్వారా పాకిస్తాన్‌లోకి ప్రవేశిస్తుంది. సింధు నది అతిపెద్ద భాగం ఇక్కడ ఉంది. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.16 మిలియన్ చదరపు కిలోమీటర్లు ఉంటుంది.

సింధు నది టిబెట్ (చైనా) నుండి ప్రారంభమై భారతదేశంలోకి ప్రవేశిస్తుంది. ఆ తరువాత పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ద్వారా పాకిస్తాన్‌లోకి ప్రవేశిస్తుంది. సింధు నది అతిపెద్ద భాగం ఇక్కడ ఉంది. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.16 మిలియన్ చదరపు కిలోమీటర్లు ఉంటుంది.

4 / 6

గంగానది భారతదేశంలోని ఉత్తరాఖండ్ పర్వతాల నుంచి ఉద్భవించి ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ మైదానాల గుండా ప్రవహిస్తుంది. తర్వాత అది బంగ్లాదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. అక్కడ దీనిని పద్మ అని పిలుస్తారు. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.09 మిలియన్ చదరపు కిలోమీటర్లు.


గంగానది భారతదేశంలోని ఉత్తరాఖండ్ పర్వతాల నుంచి ఉద్భవించి ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ మైదానాల గుండా ప్రవహిస్తుంది. తర్వాత అది బంగ్లాదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. అక్కడ దీనిని పద్మ అని పిలుస్తారు. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.09 మిలియన్ చదరపు కిలోమీటర్లు.

5 / 6

గంగా నది ప్రధాన ఉపనదులలో యమునా, ఘఘ్రా, కోసి, గండక్, సన్, చంబల్ ఉన్నాయి. సింధు నదికి ప్రధాన ఉపనదులు చీనాబ్, సట్లెజ్, బియాస్, రావి నదులు ఉన్నాయి. భారత్ - పాకిస్తాన్‌లలో దాదాపు 30 కోట్ల మంది సింధు నదీ పరీవాహక ప్రాంతంపై, భారతదేశం- బంగ్లాదేశ్‌లలో దాదాపు 40 కోట్ల మంది గంగా నదీ పరీవాహక ప్రాంతంపై ఆధారపడి ఉన్నారు.

గంగా నది ప్రధాన ఉపనదులలో యమునా, ఘఘ్రా, కోసి, గండక్, సన్, చంబల్ ఉన్నాయి. సింధు నదికి ప్రధాన ఉపనదులు చీనాబ్, సట్లెజ్, బియాస్, రావి నదులు ఉన్నాయి. భారత్ - పాకిస్తాన్‌లలో దాదాపు 30 కోట్ల మంది సింధు నదీ పరీవాహక ప్రాంతంపై, భారతదేశం- బంగ్లాదేశ్‌లలో దాదాపు 40 కోట్ల మంది గంగా నదీ పరీవాహక ప్రాంతంపై ఆధారపడి ఉన్నారు.

# నష్టాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 74వేల పాయింట్లకు పడిపోయింది. ప్రధాన బెంచ్‌మార్క్ సూచీలన్నీ ప్రారంభంలోనే లాభాలను కోల్పోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే.. సెన్సెక్స్ 74,392.54 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 74,401.11 గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 73,770.59 పాయింట్లకు చేరింది. చివరకు 200.85 పాయింట్ల నష్టంతో 73,828.91 వద్ద ముగిసింది. నిఫ్టీ 73.30 తగ్గి.. 22,397.20 పాయింట్ల వద్ద స్థిరపడింది. దాదాపు 1,463 షేర్లు పెరగ్గా.. 2,348 షేర్లు పతనమైంది. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, హీరో మోటోకార్ప్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హిందాల్కో ఇండస్ట్రీస్ నష్టపోయాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, సిప్లా, ఎన్‌టీపీసీ లాభపడ్డాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.5 శాతం తగ్గాయి. రంగాల వారీగా చూస్తే ఆటో, ఐటీ, మెటల్, మీడియా, రియాల్టీ 0.5శాతం నుంచి ఒకశాతం పతనం కాగా.. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 0.5 శాతం పెరిగాయి.

# యూజర్లకు బీఎస్ఎన్ఎల్ హోలీ ధమాకా ఆఫర్ ఈ ప్లాన్స్ వ్యాలిడిటీని పెంచిన ప్రభుత్వ టెలికాం సంస్థ




ప్రముఖ ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్‌కు 9కోట్లకుపైగా మొబైల్ యూజర్లు ఉన్నారు. వినియోగదారులందరికీ కోసం బీఎస్ఎన్ఎల్ హోలీ ధమాకా ఆఫర్‌ని ప్రకటించింది. ఈ ఆఫర్ కింద భారీగా రీచార్జ్ ప్లాన్ల చెల్లుబాటును పెంచింది. ఇది వినియోగదారులకు ఎంతో ప్రయోజనకరం చేకూరనున్నది. ఈ ఆఫర్‌ను కంపెనీ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా ప్రకటించింది. మార్చి నెలలో యూజర్ల కోసం మరింత ఆకర్షణీయమైన ఆఫర్‌లను తీసుకురావాలని బీఎస్ఎన్ఎల్ యోచిస్తున్నది. పండుగ సీజన్‌లో వినియోగదారులకు ఉత్తమ సేవలను అందించనున్నది. ఇటీవల బీఎస్ఎన్ఎల్ సరసమైన రీచార్జ్ ప్లాన్ ద్వారా ప్రైవేట్ టెలికాం కంపెనీలకు గట్టి సవాల్ విసురుతున్నది.

### హోలీ ధమాకా ఆఫర్..

బీఎస్ఎన్ఎల్ హోలీ సందర్భంగా యూజర్లకు రీచార్జ్ ప్లాన్స్ వాలిడిటీని పెంచింది. బీఎస్ఎన్ఎల్ రూ.2399 ప్రీపెయిడ్ ప్లాన్‌కు 30 రోజుల అదనంగా వ్యాలిడిటీని పెంచింది. గతంలో ఈ ప్లాన్ చెల్లుబాటు 395 రోజులు ఉండగా.. ప్రస్తుతం 425 రోజులకు పెంచింది. ఈ ప్లాన్‌లో భారత్ అంతటా అపరిమిత కాలింగ్ సౌకర్యం అందించనున్నది. అలాగే, ఢిల్లీ, ముంబయిలోని ఎంటీఎన్ఎల్ నెట్‌వర్క్‌లో కూడా ఉచిత కాలింగ్ అందుబాటులో ఉంటుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు ప్రతిరోజూ 2జీబీ హై స్పీడ్ డేటా, వంద ఉచిత ఎస్ఎంఎస్‌లను పొందవచ్చు. ఇది మొత్తం ప్లాన్ వ్యవధిలో మొత్తం 850 జీబీ డేటా అందుతుంది. దాంతో పాటు బీఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్ బీటీవీ ఉచిత సబ్‌స్క్రిప్షన్‌తో కొన్ని ఓటీటీ యాప్‌ల యాక్సెస్ సైతం లభించనున్నది. బీఎస్ఎన్ఎల్ సరసమైన ప్లాన్లను అందించడమే కాకుండా దాని నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలను కూడా బలోపేతం చేస్తోంది. 2025 ప్రథమార్థంలో భారతదేశం అంతటా ఒక లక్ష కొత్త 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేయాలని కంపెనీ యోచిస్తోంది. గత సంవత్సరం బీఎస్ఎన్ఎల్ దేశవ్యాప్తంగా 65వేల కంటే ఎక్కువ 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేసింది. మిగతా టవర్లు రాబోయే నెలల్లో అందుబాటులోకి రానున్నాయి. దాంతో వినియోగదారులకు మెరుగైన నెట్‌వర్క్ కనెక్టివిటీని అందించనున్నాయి. బీఎస్ఎన్ఎల్ ఈ కొత్త ప్లాన్స్, నెట్‌వర్క్ విస్తరణ ప్రస్తుత కస్టమర్లకు ప్రయోజనకరంగా ఉండడంతో పోటీ యుగంలో ప్రైవేట్ టెలికాం కంపెనీలకు పెద్ద ఇబ్బందికరంగా మారాయి. ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ సేవలను మెరుగుపరిచేందుకు వినియోగదారులకు తక్కువ ధరకే.. అధిక నాణ్యత గల టెలికాం సేవలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొంది.

# సిప్‌లకు తగ్గుతున్న ఆదరణ

**ఫిబ్రవరిలో 26వేల కోట్లకే పరిమితం..**




ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌ల్లోకి పెట్టుబడులు గత నెల ఫిబ్రవరిలో తగ్గుముఖం పట్టాయి. గతంతో పోల్చితే 26 శాతం పడిపోయి రూ.29,303 కోట్లకే పరిమితమయ్యాయి. అంతకుముందు నెల జనవరిలో రూ.39,688 కోట్లుగా, డిసెంబర్‌లో రూ.41,156 కోట్లుగా ఉండటం గమనార్హం. స్టాక్ మార్కెట్ ఒడుదొడుకుల నడుమ స్మాల్, మిడ్‌క్యాప్ స్కీముల్లో పెట్టుబడులు క్రమేణా క్షీణిస్తున్నట్టు మార్కెట్ నిపుణులు చెప్తున్నారు. ఫిబ్రవరిలో స్మాల్‌క్యాప్‌లోకి ఇన్వెస్ట్‌మెంట్లు రూ.3,406 కోట్లుగా, మిడ్‌క్యాప్‌లోకి రూ.3,722 కోట్లుగా ఉన్నాయి. జనవరిలో ఇవి వరుసగా రూ.2,866 కోట్లు, రూ.3,063 కోట్లుగా ఉన్నాయి. ఇక సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్)లోకి గత నెల వచ్చిన పెట్టుబడుల విలువ రూ.25,999 కోట్లుగా ఉన్నది. అయితే ఇది మూడు నెలల కనిష్ఠం. జనవరిలో రూ.26,400 కోట్లు, డిసెంబర్‌లో రూ.26,459 కోట్లుగా ఉన్నాయి. కాగా, థీమ్యాటిక్ ఫండ్స్‌లోకి రూ.5,711 కోట్లు, ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌ల్లోకి రూ.5,104 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఈక్విటీలు కాకుండా గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్)ల్లోకి ఫిబ్రవరిలో రూ.1,980 కోట్ల పెట్టుబడులు రాగా, జనవరిలో ఇవి రూ.3,751 కోట్లుగా ఉండటం గమనార్హం. డెట్ మ్యూచువల్ ఫండ్స్ నుంచి మాత్రం ఫిబ్రవరిలో రూ.6,525 కోట్లు తరలిపోయాయి.

# కోరమాండల్ చేతికి ఎన్‌ఏసీఎల్




ప్రముఖ ఎరువుల తయారీ సంస్థ కోరమాండల్ ఇంటర్నేషనల్.. హైదరాబాద్‌కు చెందిన ఎన్‌ఏసీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను హస్తగతం చేసుకోబోతున్నది. రూ.820 కోట్లతో 53 శాతం వాటాను కొనుగోలు చేసిన సంస్థ..మరో 26 శాతం అదనపు వాటాను ఓపెన్ ఆఫర్ ద్వారా కొనుగోలు చేయడానికి సిద్ధమైంది. ఈ విషయాన్ని సంస్థ బీఎస్‌ఈకి సమాచారం అందించింది. 53.13 శాతం వాటాకు సమానమైన 10,68,96,146 ఈక్విటీ షేర్లను కొనుగోలు చేయడానికి కంపెనీ బోర్డు అనుమతినిచ్చింది. ఇందుకు సంబంధించి కోరమాండల్ ఇంటర్నేషనల్, ఎన్‌ఏసీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కే లక్ష్మి రాజు(ప్రమోటర్), బ్రైట్ టౌన్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వయిజర్ ప్రైవేట్ లిమిటెడ్‌లు వాటా కొనుగోలు ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ కొనుగోలు ఒప్పందం వచ్చే కొన్ని నెలల్లో ముగియనున్నదని కోరమాండల్ వర్గాలు వెల్లడించాయి.

# మళ్లీ అమ్మకానికి ఎల్ఐసీ వాటా

**మళ్లీ అమ్మకానికి ఎల్ఐసీ వాటా**
**3 శాతం వరకు విక్రయించే యోచనలో కేంద్రం**
**రెండేండ్లలో 10 శాతం సేల్ లక్ష్యం**




ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ)లో మరింత వాటాలను అమ్మేందుకు మోదీ సర్కారు సిద్ధమవుతున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో మార్కెట్ పరిస్థితులనుబట్టి 2 నుంచి 3 శాతం వాటాలను విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు సమాచారం. అంటే స్టాక్ మార్కెట్లు నష్టాల్లో నడిస్తే తక్కువగా, లాభాల్లో పరుగులు పెడితే ఎక్కువగా ఎల్ఐసీ నుంచి ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణలు ఉంటాయన్నమాట.

### 2027కల్లా 10 శాతం..

రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఒకేసారి పెద్దమొత్తంలో కాకుండా కొద్దికొద్దిగానైనా ఎక్కువసార్లు వాటాలను అమ్మకానికి పెట్టి వీలున్నంత గరిష్ఠంగా సొమ్ము చేసుకోవాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తున్నది. ఇక 2027 మే 16కల్లా ఎల్ఐసీలో 10 శాతం వాటాను ఎట్టి పరిస్థితుల్లోనైనా అమ్మేయాలని కేంద్రం భావిస్తున్నది. స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ సెబీ మినిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ నిబంధనల్ని అందుకోవాలంటే ఇది తప్పనిసరి. 2022 మే నెలలో ఎల్ఐసీలో 3.5 శాతం వాటాను ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) ద్వారా కేంద్రం అమ్మేసిన విషయం తెలిసిందే. తద్వారా రూ.21,000 కోట్లను ఖజానాకు తరలించగా, దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ఎల్ఐసీ అడుగు పెట్టింది. అయితే మినిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ రూల్స్‌ను కంపెనీ పాటించలేపోతున్నది. ఈ నేపథ్యంలోనే మూడేండ్ల గడువు లభించింది. ఇది 2027 మే 16తో ముగియనున్నది. ఈలోపు ఎల్ఐసీలో 10 శాతం ప్రభుత్వ వాటాలను అమ్మాలని చూస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ ఏప్రిల్‌తో మొదలయ్యే ఏడాదిలో 3 శాతం మేర వాటాలను విక్రయించాలని చూస్తున్నారు.

### మరికొన్నింటిలో..

వచ్చే మూడేండ్లకుపైగా కాలంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రణాళికలో భాగంగా ఎల్ఐసీతోపాటు పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లోనూ వాటాలను అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఆయా కంపెనీల జాబితాను కూడా సిద్ధంగా ఉంచినట్టు చెప్తున్నారు. ఈ క్రమంలోనే ఇందుకోసం మర్చంట్ బ్యాంకర్లు, లీగల్ అడ్వైజర్ల సహాయార్థం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ (దీపం) దరఖాస్తులను ఆహ్వానించింది.

### నష్టాల్లో ఎల్ఐసీ షేర్లు

గడిచిన ఏడాదికిపైగా కాలంలో ఎల్ఐసీ షేర్ విలువ 23.29 శాతం క్షీణించడం గమనార్హం. గత ఆరు నెలల్నే తీసుకుంటే 26.66 శాతం పతనం కనిపిస్తున్నది. ఈ నెల రోజుల్లోనే 3.37 శాతం పడిపోయింది. దీంతో ఎల్ఐసీ షేర్లలో పెట్టుబడులు పెట్టిన మదుపరులకు నష్టాలే మిగులుతున్నట్టవుతున్నది. నిజానికి దేశంలోనే అతిపెద్ద సంస్థాగత మదుపరి ఎల్ఐసీ. వందలాది కంపెనీల్లో ఎల్ఐసీకి వాటాలున్నాయి. అయితే స్టాక్ మార్కెట్లు గతకొద్ది నెలలుగా నేలచూపుల్నే చూస్తుండటంతో ఈ వాటాలు కాస్తా ఆవిరైపోతున్నాయి. భారీ ఎత్తునే నష్టాలను మూటగట్టుకోవాల్సి వస్తున్నది. దాంతో స్టాక్ మార్కెట్ల వల్ల అటు బయటి కంపెనీల్లో పెట్టుబడులు, ఇటు సొంతంగా షేర్లు దిగజారిపోతుండటం.. ఎల్ఐసీ పాలసీదారులనూ కలవరపెడుతున్నదిప్పుడు.

# అమెరికాతో అంటకాగొద్దు

**కేంద్ర ప్రభుత్వ వైఖరి దేశానికి నష్టమే**
**ట్రంప్ ఒత్తిళ్లకు మోదీ తలొగ్గడం దురదృష్టకరం**
**అగ్రరాజ్యం స్వార్థ ప్రయోజనాలను గుర్తించాలి**
**ప్రముఖ రాజకీయ-ఆర్థిక విశ్లేషకులు డీ పాపారావు**



ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఇప్పుడు అమెరికా భయం పట్టుకుంది. ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలకు దిగుతుండటమే ఇందుకు కారణం. ఇరుగుపొరుగు దేశాలకు ఇప్పటికే సుంకాల సెగను తగిలించిన ట్రంప్.. వచ్చే నెల నుంచి భారత్‌కూ అది తప్పదని ప్రకటించేశారు. ఇక మన పొరుగు దేశం చైనాతో అమెరికా ఎప్పుడూ కాలు దువ్వుతూనే ఉంటుంది. ఇందుకు అనేక సమీకరణాలున్నాయి. ఈ విషయంలో ట్రంప్ రెండాకులు ఎక్కువే చదువుకున్నారు. అందుకే తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడైనా లేక మలిసారి అధ్యక్షుడిగా ఎన్నికై వచ్చినా చైనాపై గుడ్లురిమే చూస్తున్నారు. కానీ ఇక్కడ నొక్కిమరీ చెప్పుకోవాల్సిందేమిటంటే.. అమెరికా, ముఖ్యంగా ట్రంప్ నాకు ప్రాణమిత్రుడంటూ ప్రధాని నరేంద్ర మోదీ తిరుగుతున్నా.. భారత్‌పై సుంకాల సమరానికి తెర లేవడమే. ఇదే అంశంపై ప్రముఖ రాజకీయ-ఆర్థిక విశ్లేషకులు డీ పాపారావు 'నమస్తే తెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

### ఇదీ సంగతి..

అన్ని దేశాలను చూసినట్టుగానే ట్రంప్ భారత్‌నూ చూస్తున్నారు. కానీ ఇది అర్థం కాని మన పాలకులు ట్రంప్ సేవలో తరించిపోతున్నారు. ఆయన అడుగులకు మడుగులొత్తుతూ వంగివంగి దండాలు పెట్టడమే కాదు.. సాష్టాంగపడిపోతుండటం నిజంగా దురదృష్టకరం. అమెరికా-భారత్ రాజకీయాల్లో భావసారుప్యత కలిగిన రిపబ్లికన్ పార్టీ, బీజేపీలకు పెద్దలుగా ఉన్న ట్రంప్, మోదీలు.. అంతర్జాతీయ వేదికలపై చెట్టాపట్టాలేసుకుని తిరిగినా భారత్‌ను ఓ అవసరంగా అగ్రరాజ్యం చూస్తున్నదే తప్ప మరొకటి కాదు. ప్రధానంగా అన్నింటా తమ ఆధిపత్యానికి అడ్డుగా వస్తున్న చైనాను దెబ్బతీయాలంటే ప్రత్యామ్నాయం భారతేనని అమెరికాకు బాగా తెలుసు. అయితే చైనాతో మనకున్న (బీజేపీ భావజాలం) విభేదాల దృష్ట్యా అమెరికాను గుడ్డిగా అనుసరిస్తుండటమే కేంద్ర ప్రభుత్వం చేస్తున్న తప్పు అని చెప్పక తప్పదు. చైనాపై అమెరికాకున్న కసి తీరితే.. అప్పుడు భారతే టార్గెట్ అన్నది మరువద్దు. నిజానికి ట్రంప్ తమ దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారుగానీ భారత్‌కు ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా చేస్తున్న మేలేమీ లేదు. మొదట్నుంచీ ట్రంప్ వైఖరి 'మీ ఇంటికొస్తే ఏం ఇస్తారు.. మా ఇంటికొస్తే ఏం తెస్తారు' అన్నట్టుగానే ఉంటున్నది. తాను చెప్పదల్చుకున్నది ట్రంప్ సూటిగా చెప్తున్నా.. చైనాపై అమెరికా సుంకాలు పెంచితే ఏర్పడే వాణిజ్య యుద్ధం మనకు కలిసొస్తుందేమోనన్న భ్రమలో భారత్ ఉండటం చాలా విచారకరమే. ట్రంప్ టారిఫ్‌లతో భారతీయ ఫార్మా రంగానికి ఎదురుదెబ్బే. ఇక్కడి నుంచి ఎగుమతి అవుతున్న జనరిక్ ఔషధాలతో అమెరికన్ల వైద్య ఖర్చులు గణనీయంగా తగ్గిపోతున్నాయి. అయినప్పటికీ మా దేశంలోకి వచ్చే ఫార్మా దిగుమతులపై సుంకాలు పెంచుతామని ట్రంప్ చెప్పడం.. దానికి బెంబేలెత్తిపోయి అమెరికా నుంచి దిగుమతి అవుతున్న వస్తూత్పత్తులపై సుంకాలను తగ్గించడం, మరికొన్నింటినీ పరిశీలిస్తుండటం మోదీ సర్కారు అపరిపక్వతకు నిదర్శనం. పైగా ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి అవసరం లేకున్నా, నష్టమని తెలిసినా.. అమెరికా నుంచి రక్షణ, చమురు దిగుమతుల్ని చేసుకోవాలనుకోవడం భారత ఆర్థిక వ్యవస్థకే ముప్పు. రష్యా, అరబ్ దేశాలతో పోల్చితే అమెరికాలోని శిలాజ ఇంధనం ఖరీదెక్కువ. అయితే 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు పెంచుకోవాలని అమెరికా-భారత్ భావిస్తున్న నేపథ్యంలో మనపై ఈ భారం తప్పేట్టు లేదు. మన దగ్గర్నుంచి ఏం కొంటామన్నది చెప్పని ట్రంప్ సర్కారు.. మా దగ్గర్నుంచి మాత్రం ఇంత కొనాలని భారత్‌ను ఆదేశిస్తుండటం అమెరికా ఆధిపత్య ధోరణికి నిలువుటద్దమే.

### అన్నింటా వైఫల్యం

వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) అమలు, పాత పెద్ద నోట్ల రద్దు నిర్ణయం, కరోనాను ఎదుర్కోవడం, ద్రవ్యోల్బణం అదుపు, నిరుద్యోగం ఇలా చెప్పుకుంటూపోతే గడిచిన దాదాపు పదకొండేండ్లలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అన్నింటా విఫలమైందనే చెప్పవచ్చు. చివరకు 'మేక్ ఇన్ ఇండియా' అంటూ తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రకటించిన పీఎల్ఐ స్కీమ్ కూడా దాదాపు ఉత్తదే అని తేలిపోయింది. ఇప్పుడు ట్రంప్ టారిఫ్‌లను పెంచితే భారత్‌లో తయారై అమెరికాకు ఎగుమతి అవుతున్నవన్నీ ఒక్కసారిగా పిరమైపోతాయి. ముఖ్యంగా దేశంలో తయారవుతున్న స్మార్ట్‌ఫోన్లకు అమెరికాలో ధరలు పెరిగి గిరాకీ తగ్గిపోతుంది. ఇదే జరిగితే ఇక్కడున్న యాపిల్ (ఐఫోన్) తదితర సంస్థలన్నీ వెనక్కిపోవడం ఖాయమే. అల్యూమినియం, ఉక్కు మరికొన్నింటిపైనా సుంకాల భారం తప్పడం లేదు. కాబట్టి స్పష్టంగా చెప్పాలంటే ట్రంప్ టారిఫ్‌లతో భారత్‌కే ఎక్కువ నష్టం. అమెరికా నిర్ణయాలకు చైనా గట్టిగా స్పందిస్తుండటంతో దానికొచ్చే నష్టమేమీ లేదు. ఎటొచ్చి అటు అమెరికాకు, ఇటు చైనాకు దగ్గర కాలేక రెంటికీ చెడ్డ రేవడిలా మిగిలేది భారతే. ఈ ట్రేడ్ వార్‌తో చైనా నుంచి పరిశ్రమలు భారత్‌కు వచ్చినా.. అవే సుంకాలు ఇక్కడా ఉన్నందున కార్పొరేట్లు ఆఖరుకు అమెరికాకే వెళ్లిపోయే వీలున్నది. అయితే వాణిజ్యం విషయంలో కలిసి నడుద్దామంటూ ముందుకొచ్చిన చైనాతో భారత్ జట్టు కడితే లాభదాయకమనే చెప్పవచ్చు. సుంకాల సెగను తప్పించేందుకు ఆగమేఘాలపై అమెరికాకు వెళ్లిన మన వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌తో ఒనగూరిందేమీ లేదు మరి. మొత్తానికి ట్రంప్ దృతరాష్ట్ర కౌగిలి నుంచి మోదీ బయటపడితేనే భారత్‌కు భవిష్యత్తు. దేశ ప్రయోజనాలను ఫణంగా పట్టైనా, పార్టీ ప్రయోజనాలను చూసుకుంటే మాత్రం అంతకన్నా ఘోర తప్పిదం మరొకటి ఉండదు.

### జీటీఆర్ఐదీ ఇదే మాట..

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులకు మోదీ సర్కారు అనవసరంగా భయపడిపోతున్నదని అంతర్జాతీయ ఆర్థిక విశ్లేషణ సంస్థ గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనీషియేటివ్ (జీటీఆర్ఐ) అభిప్రాయపడుతున్నది. ట్రంప్ టారిఫ్‌లకు బెంబేలెత్తిపోయి చర్చలు జరుపాల్సిన పనిలేదని జీటీఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాత్సవ అంటున్నారు. చైనా, కెనడా, యూరోపియన్ యూనియన్ దేశాలు స్పందిస్తున్నట్టుగానే ట్రంప్ సుంకాల విషయంలో భారత్ వైఖరి ఉండాలని సూచించారు. అమెరికా మోటర్‌సైకిళ్లు తదితరాలపై సుంకాలను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో జీటీఆర్ఐ వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి. అమెరికా ప్రయోజనాలు ఎక్కువగా ఉండేలా ట్రంప్ చేస్తున్న ఒత్తిళ్లకు భారత ప్రభుత్వం తలొగ్గితే నష్టమేనంటున్న ఆయన.. తప్పుడు గణాంకాలు, సమాచారంతో ట్రంప్ సర్కారు లేనిపోని విమర్శలకు దిగుతున్నదని మండిపడ్డారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అమెరికా డిమాండ్లను ప్రాధాన్యతాంశంగా పరిగణిస్తుండటం ఇప్పుడు పెద్ద ఎత్తున విమర్శలకు తావిస్తున్నది.

# ఇండస్‌ఇండ్ లెక్కల్లో 2,100 కోట్లు తేడా




**డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో బయటపడ్డ వైనం**
**ఒక్కరోజే 27 శాతానికిపైగా పడిపోయిన బ్యాంక్ షేర్ విలువ**

దేశంలోని టాప్-5 ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో ఒకటైన ఇండస్‌ఇండ్ బ్యాంక్ లెక్కల్లో ఏకంగా రూ.2,100 కోట్ల తేడా బయటపడింది. గత ఏడాది డిసెంబర్ నాటికున్న బ్యాంక్ నికర విలువలో ఇది దాదాపు 2.35 శాతానికి సమానం కావడం గమనార్హం. కాగా, డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో ఈ వ్యత్యాసాన్ని బ్యాంక్ గుర్తించింది. నిరుడు సెప్టెంబర్, అక్టోబర్ అకౌంటింగ్‌లో తప్పుల్ని కనుగొన్నామని, గత వారమే ఈ విషయాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)కు ప్రాథమికంగా తెలియపర్చామని బ్యాంక్ సీఈవో, ఎండీ సుమంత్ కత్‌పాలియా తాజాగా తెలిపారు. అయితే బ్యాంక్ లాభాలు, మూలధనం దృష్ట్యా సదరు రూ.2,100 కోట్లను సర్దుబాటు చేసుకునే సామర్థ్యం తమకున్నదని చెప్పినా.. స్టాక్ మార్కెట్లలో మదుపరుల భయాలను అడ్డుకోలేకపోయారు. మంగళవారం ట్రేడింగ్‌లో అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)ల్లో 27 శాతానికిపైగా ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్ విలువ దిగజారింది. బీఎస్ఈలో 27.17 శాతం కోల్పోయి రూ.655.95 వద్ద ముగియగా, ఒకానొక దశలో 52 వారాల కనిష్ఠాన్ని తాకుతూ రూ.649కి పతనమైంది. ఎన్ఎస్ఈలోనూ 27.06 శాతం నష్టపోయి రూ.656.80 వద్ద నిలిచింది. నిజానికి సోమవారమే ఈ సమాచారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలియపర్చగా.. లెక్కల్లో అసలు తేడా ఎంతన్నది వచ్చే నెల్లోగానీ తెలియకుండా ఉన్నది. ఓ బయటి ఏజెన్సీతో బ్యాంక్ విచారణ జరిపిస్తున్నది. ఆ నివేదిక వస్తేగానీ అకౌంటింగ్‌లో కచ్చితమైన వ్యత్యాసం వెలుగుచూడదు.


### అసలేం జరిగింది..

గడిచిన ఫారెక్స్ లావాదేవీలకు సంబంధించి హెడ్జింగ్ ఖర్చుల్ని బ్యాంక్ తక్కువగా అంచనా వేసినట్టు ఓ అంతర్గత సమీక్షలో తేలింది. దీనివల్ల రూ.2,100 కోట్ల వరకు లెక్కల్లో వ్యత్యాసం వచ్చింది. దీన్ని చక్కదిద్దేంత మూలధనం ఉందని చెప్పినా ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున అమ్మకాలకు తెగబడ్డారు. బ్యాంకులో పాలనాపరమైన లోపాలున్నాయన్న ఆందోళనలు మదుపరుల్లో నెలకొన్నాయి. గత వారం బ్యాంక్ సీఈవో, ఎండీ కత్‌పాలియా పదవీకాలాన్ని మూడేండ్లకు పెంచుతూ ఇండస్‌ఇండ్ బ్యాంక్ బోర్డు ప్రతిపాదించినా, ఆర్బీఐ మాత్రం ఏడాదికే అనుమతిచ్చింది. దీంతో సోమవారం బ్యాంక్ షేర్ 4 శాతం వరకు నష్టపోయింది. ఈ క్రమంలో మంగళవారం ఏడాది కనిష్ఠానికి క్షీణించింది.



# 'కరుప్పు' అంటూ వస్తున్న సూర్య.. టైటిల్ ఫస్ట్ లుక్ రిలీజ్

తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటులలో కథానాయకుడు సూర్య ఒకరు. ఆయన నటించిన ప్రతి సినిమా ఇక్కడ కూడా విడుదలవుతుంది. అంతేకాదు, వైవిధ్యానికి పెద్ద పీట వేస్తూ ఆసక్తికర చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వస్తారు. ఇప్పటికే తెలుగు దర్శకుడు వెంకి అట్లూరితో సినిమా చేస్తున్న సూర్య తమిళ కమెడియన్ ఆర్జే బాలాజీ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. సూర్య 45గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి తాజాగా ఫస్ట్‌లుక్‌తో పాటు టైటిల్‌ను ప్రకటించింది చిత్రయూనిట్. ఈ సినిమాకు కరుప్పు (నలుపు) అనే టైటిల్ పెట్టినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై రూపొందుతున్న ఈ మూవీకి సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నాడు.



## 'పెద్ది'లో రామ్ బుజ్జిగా దివ్యేందు..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో 'మీర్జాపూర్' వెబ్‌సిరీస్ ఫేమ్, బాలీవుడ్ స్టార్ యాక్టర్ దివ్యేందు శర్మ కీలక పాత్ర చేస్తున్నారు. గురువారం మేకర్స్ ఆయనకి బర్త్ డే విషెస్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో రామ్ బుజ్జి అనే ఆసక్తికరమైన క్యారెక్టర్‌లో ఆయన కనిపించబోతున్నారు. క్రికెట్ బంతిని ఎగరేస్తూ ఇంటెన్స్ లుక్‌లో కనిపించిన దివ్యేందు పోస్టర్ అదిరిపోయింది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్మించిన మాసీవ్ సెట్లో హై-ఆక్టేన్, హై బడ్జెట్‌తో ఓ భారీ ట్రైన్ యాక్షన్ ఎపిసోడ్ షూట్ చేస్తున్నారు. ఈ మైండ్- బ్లోయింగ్ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో మేజర్ హైలైట్‌గా వుండబోతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం 2026 మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజున ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.





## ఓటీటీకి పూరి జగన్నాథ్ తమ్ముడి సినిమా..

దర్శకుడు పూరి జగన్నాథ్ సోదరుడు శ్రీరామ్ శంకర్ హీరోగా నటించిన చిత్రం ఒక పథకం ప్రకారం. ఈ ఏడాదిలో ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమాకు మలయాళ డైరెక్టర్ వినోద్ కుమార్ విజయన్ దర్శకత్వం వహించారు. క్రైమ్ థ్రిల్లర్ జోనర్లో వచ్చిన ఈ సినిమాలో శృతి సోది, ఆషిమా నర్వాల్, సముద్రఖని కీలక పాత్రలు పోషించారు. తాజాగా ఈ సినిమా ఓటీటీకి వచ్చేసింది. రిలీజైన ఐదు నెలల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ రోజు నుంచే సన్ నెక్స్ట్‌లో అందుబాటులోకి వచ్చింది. ఈ సినిమా క్లైమాక్స్ యాక్షన్ సీన్ కోసం 25 డాగ్స్‌తో ఫైట్ సీన్ తెరకెక్కించారు. కాగా.. హీరో సాయిరాం శంకర్ 143, బంపర్ ఆఫర్ లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు. చాలా గ్యాప్ ఇచ్చిన ఈ ఏడాది ఒక పథకం ప్రకారం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఈ కథ మొత్తం 2014 విశాఖపట్నంలో జరుగుతూ ఉంటుంది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిద్ధార్థ నీలకంఠ (సాయిరాం శంకర్) భార్య సీత (ఆషిమా నర్వాల్) షాపింగ్ కి వెళ్లగా అక్కడ భార్య మిస్ అవుతుంది. ఆమె ఏమైందో తెలియక ఇబ్బంది పడుతున్న సిద్ధార్థ డ్రగ్స్‌కు బానిస అవుతాడు. అయితే సిద్ధార్థతో కలిసి డ్రగ్స్ తీసుకునే దివ్య(భాను శ్రీ) అనూహ్యంగా దారుణమైన స్థితిలో హత్యకు గురవుతుంది. ఈ కేసు విచారణలో ఏసిపి రఘురాం(సముద్రఖని), సిద్ధార్థ ఈ మర్డర్ చేశాడని భావించి అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెడితే డ్రగ్స్ కేసు కారణంగా సస్పెండ్ కావడంతో ఆ స్థానంలో ప్రాసిక్యూటర్‌గా రావాలని ప్రయత్నించే చినబాబు (కళాభవన్ మణి) కూడా సిద్ధార్థని ఇరికించే ప్రయత్నం చేస్తాడు. అయితే తాను స్వతహాగా లాయర్ కావడంతో తాను హత్య చేయలేదని నిరూపించుకునే ప్రయత్నం చేస్తాడు సిద్ధార్థ్. తర్వాత ఇదే క్రమంలో అనేక హత్యలు జరుగుతున్నాయని తెలుసుకుని అసలు ఈ హత్యలకు కారణం ఎవరు అని తెలుసుకునే ప్రయత్నం చేస్తాడు.



## బికినీలో రమ్య పసుపులేటి అందాల జాతర..



సిటీలో 'అనంత పద్మనాభ స్వామి' సెట్..

# పాట కోసమే పది కోట్లు!

'పెదకాపు' చిత్రం ఫేమ్ విరాట్ కర్ణ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'నాగబంధం'. 'ది సీక్రెట్ ట్రెజర్' అన్నది ట్యాగ్‌లైన్. నిర్మాత అభిషేక్ నామా ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. నభా నటేశ్, ఐశ్వర్యా మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా సమర్పణలో ఎన్ఐకే స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్‌పై కిశోర్ అన్నపురెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ సినిమా కోసం ప్రొడక్షన్ డిజైనర్ అశోక్ కుమార్ ప్రత్యేకంగా తీర్చిదిద్దిన కేరళ అనంత పద్మనాభ స్వామి టెంపుల్ సెట్‌లో పాట చిత్రీకరణ జరుగుతోంది. "ఈ పాటలో విరాట్ కర్ణతో పాటు 5000 మంది నృత్య కళాకారులు పాల్గొంటున్నారు. బాలీవుడ్ కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య పర్యవేక్షణలో ఈ ?టను చిత్రీకరిస్తున్నాం. ఈ ఒక్క ఎపిసోడ్‌కే రూ. 10 కోట్లు బడ్జెట్ కేటాయించాం. ఈ అద్భుతమైన సీక్వెన్స్ ఎప్పటికీ గుర్తుండిపోయేలా ఉంటుంది" అని చిత్రయూనిట్ పేర్కొంది. జగపతిబాబు, జయప్రకాశ్, మురళీ శర్మ, బీఎస్ అవినాష్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సౌందర్ రాజన్ ఎస్, సంగీతం: అభే.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332